ప్రజాస్వామ్య విలువల కోసం (masthead slogan)

# నేటిధాత్రి ®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

వరంగల్ గురువారం 12-08-2021 సంపుటి : 17 సంచిక : 110 పేజీలు : 08 రూ॥ 5.00

## గెలుపు నాదే



2లో..

## మందకృష్ణను పరామర్శించిన బండి



**దిల్లీ,నేటిధాత్రి:** దిల్లీని ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణను భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మందకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రిజర్వేషన్ల వర్గీకరణ అంశాలపై కేంద్రమంత్రులను కలవడానికి దిల్లీకొచ్చిన ఆయన ఆదివారం ఇక్కడి వెస్టన్ కోర్టులో స్నానాలగదిలో జారిపడటంతో తుంటి ఎముక విరిగింది. దీంతో మందకృష్ణను ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రికి తరలించారు. శస్త్రచికిత్స చేయడంతో ప్రస్తుతం ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు.

# ప్రస్టేషన్ ప్రసంగాలు.!

- అర్థం పర్థంలేని ఈటెల సవాళ్లు?
- ఒకప్పుడు కాదు, ఇప్పుడు నీ సత్తా ఏమిటో చూపించాలి
- నా నియోజకవర్గం అన్నంత మాత్రనా సరిపోదు
- ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలు ఓటుతో చెబుతారు
- హరీష్‌రావు ఎందుకొచ్చి పోటీ చేస్తారు?
- ముఖ్యమంత్రి పోటీకి దిగాలా ..?
- ఈటెల నిలబడితే సిద్ధిపేటలో ఓటు పడుతుందా?
- అతి ప్రసంగం ఆదిశూన్యం అంటే ఇదే మరి!





కట్టా రాఘవేంద్రరావు
చీఫ్ ఎడిటర్ (విశ్లేషణ కర్త)
8297779999,9908658888

**హుజురాబాద్ ( హైదరాబాద్),నేటిధాత్రి:** సవాలుకు కూడా సచ్చీలత వుండాలి. ఇదేమీ వ్యవస్థ కోసం ప్రయత్నం కాదు. వ్యక్తి కోసం పాకులాట. ఈటెల రాజేందర్ రాజకీయ అస్థిత్వానికి జరుగుతున్న ఎన్నిక. అది నా అడ్డా...నేను ఇంత కాలం గుండెల్లో పెట్టుకున్న అడ్డా..నేను ప్రగతి పథంలో పరుగులు పెట్టించిన అడ్డా అన్నప్పుడు అర్థం పర్థంలేని సవాళ్లెందుకు అని జనం అనుకుంటున్నారు. ఈటెల రాజేందర్ విషయంలో అన్యాయం జరిగిందా? న్యాయం జరిగిందా? అన్నది జనం చెప్పాలి. అంతే గాని నాకు అన్యాయం జరిగింది. నన్ను మీరే కాపాడాలి అంటే ఎందుకు కాపాడాలో కూడా చెప్పాలి కదా! అసైన్డ్ భూములు పేదల వద్దనుంచి తీసుకున్నందుకా? కాదు కొనుక్కున్నానని సమర్ధించుకుంటే సరిపోతుందా? ప్రభుత్వాలు తీసుకోవడం లేదా? అంటే రాజ్యాంగపరంగా అలాంటి వెసులు బాటు ఒక్క ప్రభుత్వాలకు మాత్రమే వున్నాయి. అంతే గాని ఏ వ్యక్తి పడితే ఆ వ్యక్తి అసైన్డ్ భూమలు కొనుగోలు చేయడానికి వీలు లేదు. ఇక ఆత్మగౌరవం అంటారా? రాజకీయాలంటేనే నిత్యం క్రీడ. ఇవ్వాల పదవిలో వున్నావా లేదా? అన్నదే చూసుకోవాలి. అంతే గాని నేను రాజకీయాల్లో శాశ్వతం అనుకున్నవారే ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటారని చెప్పడానికి ఈటెల రాజేందర్ ఒక సాక్ష్యంగా మారుతారు.

### ప్రాంతీయపార్టీ..?

అసలు ముందు ప్రాంతీయ పార్టీ అంటే ఏమిటో తెలుసుకోవాలి. ఒక వ్యక్తి తాను వ్యవస్థలో మార్పుకోసమో, తన రాజకీయ భవిష్యత్ కోసమే...ఏర్పాటు కోసం పోగు చేసుకునే సమాజామే రాజకీయ పార్టీ. పార్టీ అవసరాల కోసం పార్టీని ఏర్పాటు చేసిన వారు రమ్మన్నా, రాజకీయంగా ఎదగాలన్న ఆలోచనతో ఆ పార్టీలో చేరినంత మాత్రాన ఆ పార్టీ ఎప్పుడూ చేరిన వారిది కాదు. ఎళ్లకాలం చేర్చుకున్నవారిదే అవుతుంది. జాతీయ పార్టీలు ఇందుకు కొంత మినహాయింపు కావొచ్చు. కాని ప్రాంతీయపార్టీలు ఎప్పుడూ ఒక వ్యక్తి స్వామ్యం మీదే ఆధారపడి పనిచేయాలి. లేకుంటే ఆ పార్టీ పరిస్థితి మరో రకంగా వుంటుంది. అది తెలిసి కూడా నేను కూడా బాస్‌ను అనుకోవడం

2లో..

## హుజూరాబాద్
# తెరాస అభ్యర్థిగా గెల్లు శ్రీనివాస్

**హైదరాబాద్,నేటిధాత్రి:** హుజూరాబాద్ టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఆ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పేరును ఖరారు చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటన చేశారు. దళిత బంధు ప్రారంభ సమావేశం సందర్భంగా ఈ నెల 16వ తేదీన హుజూరాబాద్‌లో నిర్వహించే బహిరంగ సభలో గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను నియోజకవర్గ ప్రజలకు సీఎం కేసీఆర్ పరిచయం చేయనున్నారు. హుజూరాబాద్ టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ పేరును ప్రకటించిన నేపథ్యంలో ఆయనకు గులాబీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

### గెల్లు శ్రీనివాస్ యాదవ్ నేపథ్యం

కరీంనగర్ జిల్లా వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన గెల్లు మల్లయ్య, లక్ష్మీ దంపతులకు శ్రీనివాస్ యాదవ్.. 1983, ఆగస్టు 21న జన్మించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఏ, ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. ఇదే యూనివర్సిటీలో రాజనీతి శాస్త్రంలో పీహెచ్‌డీ చేస్తున్నారు.



- గెల్లు శ్రీనివాస్‌ను ఖరారు చేస్తూ సీఎం కేసీఆర్ ప్రకటన
- 16న బహిరంగసభలో పరిచయం చేయనున్న కేసీఆర్
- అభ్యర్థి ప్రకటనతో తెరాస శ్రేణుల్లో ఉత్సాహం
- హుజురాబాద్‌లో జోరందుకున్న ఉప ఎన్నిక ప్రచారం

ఇంటర్ వరకు కరీంనగర్ జిల్లాలోనే చదివిన శ్రీనివాస్.. ఉన్నత విద్య కోసం హైదరాబాద్‌కు వచ్చారు. గగన్ మహల్‌లోని ఏవీ కాలేజీలో బీఏ చదువుతున్న రోజుల్లోనే విద్యార్థి రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు. అంబర్‌పేటలోని ప్రభుత్వ బీసీ హాస్టల్‌లో ఉంటూ డిగ్రీ పూర్తి చేసిన ఆయన.. 2003 నుంచి 2006 వరకు హాస్టల్ అధ్యక్షుడిగా కొనసాగారు. ఆ కాలంలో బీసీ విద్యార్థుల సమస్యలపై పోరాడారు. డిగ్రీ చదువుతున్న రోజుల్లో కేసీఆర్ ప్రసంగాలకు ఆకర్షితుడైన గెల్లు శ్రీనివాస్ యాదవ్.. ఆయనకు మద్దతుగా పని చేశారు. ఈ క్రమంలో ఏవీ కాలేజీలో టీఆర్ఎస్వీ అధ్యక్షులుగా (2003-06) గెల్లు కొనసాగారు. 2003-04 విద్యాసంవత్సరంలో బీసీ విద్యార్థుల ఫీజు రియింబర్స్‌మెంట్ కోసం ఇందిరా పార్కులో అప్పటి సీఎం చంద్రబాబుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించారు. బొమ్మెర రామ్మూర్తి, బాబా ఫసీయుద్దీన్ నాయకత్వంలో

2లో..

# రంగంలోకి ట్రబుల్ షూటర్

- ఇక వార్ వన్ సైడేనంటున్న పార్టీ శ్రేణులు
- తెరాసలో కొనసాగుతున్న సెంటిమెంటు
- ఉద్యమకాలం నుంచి వస్తున్న ఆనవాయితీ
- స్టేషన్ ఘన్‌పూర్ నుండి కొడంగల్‌లో తెరాస గెలుపు దాకా!
- ప్రత్యర్థులకు చుక్కలేనని పార్టీలో చర్చ
- తన నియోజకవర్గమే కాదు, గజ్వేల్‌లో కూడా ఆయనదే ప్రచారం



**హైదరాబాద్,నేటిధాత్రి:** ఇది సెంటిమెంటు. తెరాసలో బలంగా నమ్మే ఆనవాయితీ. ఒక్కసారి ట్రబుల్‌షూటర్ హరీష్‌రావు బరిలోకి దిగారంటే ఇక వార్ వన్‌సైడ్ అయినట్లే...అన్నీ విజయాలే..ఇంత వరకు ఓటమన్నది లేదు. దుబ్బాకను బూచిగా కొందరు చూసినా, ఇది నైతికంగా హరీష్‌దే గెలుపు. కాని ఆయన సాధించిన విజయాల ముందు దుబ్బాక చాలా చిన్న అంశం. తెలంగాణ ఉద్యమ జెండా ఎగరేసిన నుంచి మొదలు, ఊరూర గద్దెలు నిర్మించిన రోజులనుంచి ఎక్కడ ఎన్నికలైనా, అవి సార్వత్రిక ఎన్నికలైనా, ఉప ఎన్నికలైనా, స్థానిక సంస్థల ఎన్నికలైనా సరే మంత్రి హరీష్‌రా వు భుజాన వేసుకున్నారంటే ఇక అక్కడ కారుకు ఎదురుండదు. ప్రత్యర్థులకు డిపాజిట్లు వుండవు. తొలిసారి ఎమ్మెల్యేలు రాజీనామా చేసిన దగ్గరనుంచి,

2లో..

# పోలీసులకు సవాల్‌గా హుజూరాబాద్!?

**నేటిధాత్రి ప్రత్యేక కథనం :**
ఓ నాయకుడు సినిమా ఫక్కీలో వేసే ఎత్తుగడ బైటకు పొక్కింది. కొంత మందిని ఆత్మాహుతి కోసం ఒప్పించినట్లు ప్రచారం విస్తృతంగా జరుగుతోంది. తొలుత ఆ నాయకుడి సభల్లో అలజడి జరగాలని నిర్ణయించారని తెలిసింది. తర్వాత వారు రూటు మార్చుకున్నారట. దళిత బంధు పథకం అమలు కోసం హుజూరాబాద్‌ను ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకున్నది. తొలివిడత ఐదు వేల కుటుంబాలకు దళిత బంధు అందనుంది. ఆ కుటుంబాలతో ముఖ్యమంత్రి కేసిఆర్ సమావేశం కానున్నారు. ఐదువేల కుటుంబాలకు చెందిన వ్యక్తులతోపాటు, పార్టీ శ్రేణులంతా మొత్తం లక్ష మందితో హుజూరాబాద్‌లో సభ ఏర్పాటుకు ప్రయత్నాలు పూర్తవుతున్నాయి. ముఖ్యమంత్రి కేసిఆర్ సభలో ఓ నేత నియమించుకున్న ఆత్మాహుతికి సిద్ధపడ్డవారు ఆ నేతను అన్యాయం జరిగిందంటూ పెద్దగా అరుపులు కేకలతో, పెట్రోల్ పోసుకోవడం వంటి వాటికి తెగబడేలా స్కెచ్ వేసినట్లు ప్రచారం సాగుతోంది. మరి ఇదే జరిగితే రాష్ట్రంలో అలజడి మొదలౌతుంది. జరగకూడనిది జరిగితే అది రాష్ట్రానికే పెద్ద తలవంపులుగా మారుతుంది. నిజంగా ఇలాంటిదేదైనా జరుగుతుందా? అన్నదానిపై ఇప్పటికే అటు పోలీసు యంత్రాం గం, ఇటు ఇంటలిజెన్స్ వర్గాలు తలలు పట్టుకుం టున్నాయి. విస్తృతమైన సోదాలు నిర్వహిస్తున్నారు. హుజూరా బాద్‌కు ఎవరు వస్తున్నారు? ఎవరు వెళ్తున్నారన్నదానిపై కూడా పూర్తి సమాచారాలు సేకరిస్తున్నారు. అయినా ఇలాంటి దుష్ట సాహసాలు చేసేవాళ్లు పోలీసుల కళ్లు గప్పి పోవడానికి చేయాల్సినంత ప్రయత్నం చేస్తారు. ఇదే ఇప్పుడు పోలీసులకు, ఇంటలిజెన్స్‌వర్గాలకు పెను సవాలుగా మారింది.

### బూత్‌కు 50 మంది పరాయి వాళ్లు..?

హుజూరాబాద్‌లో ఉప ఎన్నిక నోటిఫికేషన్ రాకముందే, ఓ పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున ఆ ప్రాంతాన్ని చుట్టిముట్టినంత పనిచేశారని తెలుస్తోంది. నియోజకవర్గంలోని మొత్తం బూతుల్లో పొరుగు రాష్ట్రాలకు చెందని, తెలుగు తెలియని వ్యక్తులు వందలాది మంది ఇప్పటికే చేరుకున్నారట. వాళ్లంతా ఓపార్టీకి ప్రచారం చేస్తూ, స్థానిక నేతలకు సహకరిస్తున్నారట. వాళ్లు ఎక్కడివారన్నది



- ఆత్మాహుతికి సిద్ధపడ్డవారు సీఎం సభలో చేరే అవకాశం?
- వారిని గుర్తుపట్టడం పోలీసులకు కత్తి మీద సామే?
- బూత్‌కు 50 మంది ఇతర రాష్ట్రాల వారు పనిచేస్తున్నారట..?
- తెలుగు రాని వాళ్లు ఓ పార్టీకి ప్రచారం సాగిస్తున్నారట?
- ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న అనుమానంలో ప్రజలు
- సానుభూతి కోసం ఓ నేత చేస్తున్న కుటిలయత్నం ఎలా బైటపడుతుందన్న దానిపై సర్వత్రా ఆసక్తి?

2లో..

# ప్రజా సంక్షేమం అభివృద్దే తెరాస లక్ష్యం

- ఆత్మ గౌరవం గురించి మాట్లాడే నైతికత ఈటలకు లేదు
- భాజపాకు ఓటు ఎందుకు వేయాలో ప్రజలు ప్రశ్నించాలి
- ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు



2లో..

**జమ్మికుంట,(కరీంనగర్ జిల్లా)నేటిధాత్రి:** రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల అండదండలు ఎల్లవేళలా ఉంటాయని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక దర్శనం చేసుకోగా.. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం






నేటిధాత్రి
Page : 2
12-08-2021 గురువారం

# రంగంలోకి ట్రబుల్ షూటర్

మొదటిపేజీ తరువాయి

కరీంనగర్ పార్లమెంటు స్థానానికి కేసిఆర్ రాజీనామా చేసిన కాలంనుంచి హరీష్‌రావుదే ఎన్నికల బాధ్యత. అదో సెంటిమెంటు. 2006లో తెరాస ఉప ఎన్నికలకు వెళ్లింది. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంనుంచి కడియం శ్రీహరి గెలిచారు. తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి రాజయ్య గెలిచారు. తర్వాత ఆయన తెరాసలో చేరారు. తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, తెరాసలో చేరడంతో ఉప ఎన్నిక వచ్చింది. ఎక్కడైతే కడియంను ఓడించే ప్రచారం చేశాడో, అక్కడే అదే కడియంతో కలిసి పార్టీ కోసం ప్రచారం చేసిన ఘనత కూడా హరీష్‌రావుకే దక్కింది. ఇలాంటి సందర్భాలు చాలా అరుదు. అప్పటినుంచి హరీష్‌రావును ట్రబుల్ షూటర్ అంటూ సంబోధిస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటుగా రేవంత్ రెడ్డి తెలంగాణ మొత్తం తిరుగుతూ ప్రచారం చేసిన సమయమది. ముఖ్యమంత్రి కేసిఆర్ సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ మంత్రి హరీష్‌రావుకు కొడంగల్ బాధ్యత అప్పగించారు. ఎక్కడి సిద్ధిపేట, ఎక్కడి కొడంగల్. అందరూ ఊహించింది ఒకటి. కాని జరిగింది ఒకటి. రేవంత్ రెడ్డిని ఓడించి చూపించిన ఘనత హరీష్‌కు దక్కింది. అంతే కాదు ఇటు సిద్ధిపేట, అటు గజ్వేల్ ప్రచార బాధ్యతలు కూడా హరీష్‌రావే చూసుకోవాల్సిన పరిస్థితి. ఇదిలా వుంటే ఉమ్మడి మెదక్ జిల్లా నియోజకవర్గాల బాధ్యతను ఆయన భుజాల మీదే వేసుకున్నారు. పార్టీకి తిరుగులేని విజయాలను అందించారు. నారాయణ ఖేడ్ ఉప ఎన్నికలో అన్నీ తానైన ప్రచారం నిర్వహించి కారును గెలిపించారు. ఇదీ ఆయన ట్రాక్ రికార్డు. ఇలాంటి అవకాశాలు బహుషా ఏ ఇతర రాజకీయపార్టీలో, ఏ నాయకుడికి రాలేదు. ఇక భవిష్యత్తులో రాకపోవచ్చు. వయసు రిత్యా ఆయనే మోసిన బారం చాలా పెద్దదే అని చెప్పాలి. ఎన్ని బాధ్యతల ప్పగించినా చిరునవ్వుతో ఎదుర్కొని నిలబడడం, విజయాలు సాధించడం ఆయనకు మాత్రమే సాధ్యమైంది.

**తాజాగా హుజూరాబాద్?**

ఎలాగైనా తెరాస గెలవాల్సిన అవసరం. పార్టీని మోసం చేసిన వ్యక్తి చేసిన విశ్వాసఘాతుకాన్ని ప్రజలకు చెప్పి, తెరాసను గెలిపించాలి. ఇది ఇప్పుడు హరీష్‌రావు ముందున్న సవాలు. ఇది ఆయనకు పెద్ద విషయమేమీ కాదు. ఆయన రంగంలోకి దిగాడంటే ఎప్పుడు ఎక్కడినుంచి ఎలా రాజకీయాన్ని రంజుగా మారుస్తాడో ఎవరకీ అర్థం కాదు. ఎందుకంటే తెలంగాణలో బూత్ కార్యాచరణ మొదలుపెట్టిందే హరీష్‌రావు. ముందు తన నియోజకవర్గంలో అమలు చేసి,దాన్ని తాను ఎక్కడైతే అమలు చేస్తాడో అక్కడ అమలు చేసి చూపించడమే కాదు, గత 2018 ఎన్నికల్లో తెరాస గెలవడానికి కారణమైన సూత్రమది. అది హరీష్ సృష్టే అన్నది చాలా మందికి తెలియదు. ఇక ఎన్నికల మూడ్ హుజూరాబాద్‌లో వచ్చేసింది. త్వరలో హుజూరాబాద్‌లో దళితుల్లో ఆర్థిక స్వావలంబన కోసం, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న దళిత బంధును అడ్డుకోవాలన్న కుట్ర చేస్తున్న ప్రతిపక్షాలను ఎదుర్కొవాలంటే హరీషే కరక్టు అన్నది ముఖ్యమంత్రి కేసిఆర్‌కు తెలుసు. మూడు రోజుల పాటు హుజూరాబాద్‌లో మకాం వేసి, ముందు పరిస్థితిని అవగాహన చేసుకొని, ఇక స్థితిగతులను అంచనా వేసి, రాజకీయం నడపడం మొదలు పెడితే కారుకు ఎదురే వుండదు. ఆయన విజయాలకు తిరుగేవుండదు. అదీ హరీష్‌రావంటే అని ఇప్పటికే హుజూరాబాద్ నేతలు అంటున్నారు. ఎప్పుడెప్పుడు హరీష్ వస్తాడా అని ఎదురు చూస్తున్నారు.

# దుర్గరాణిని సత్కరించిన డాక్టర్ సత్యం శ్రీరాగం



**కూకట్పల్లి,నేటిధాత్రి:** తెలంగాణ మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురా లిగా నియమించినందుకు దుర్గా రాణి ని శాలువతో సత్కరించి అభినం దించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మహిళలకి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటూ సమాన గౌరవాలిస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు మంత్రి మండలిలో మహిళలకి ఎక్కువ స్థానాలను ఇచ్చి గౌరవం కల్పించింది కాంగ్రెస్ పార్టియేనేని గుర్తుచేశారు. మహిళలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరి కూకట్ పల్లి నియో జకవర్గంలో కాంగ్రెస్ పార్టీని పటిష్ట పర చాలని, మహిళలు రాజకీయాల్లో రాణిం చటానికి కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి కృషి చేసిందని సత్యం శ్రీరంగం తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో యూగేందర్ రెడ్డి, రాజు ముదిరాజ్, మధు గౌడ్, కృష్ణ రాజ్ పుత్, జ్యోతి, రేష్మ, స్వరూప ముది రాజ్, అరుణ యాదవ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు సవాల్‌గా హుజూరాబాద్!?

మొదటిపేజీ తరువాయి

ఎవరికీ తెలియదు. కాని వారు తెలుగు మాట్లాడడం లేదని మాత్రం తెలుస్తోంది. ప్రజా స్వామ్యంలో ఎవరు ఎక్కడైనా పోటీ చేయొచ్చు. ప్రచారం సాగించొచ్చు. ఇదే ఇప్పుడు హుజూరాబాద్ నియోజకవర్గంలో కొత్త సవాలును తెచ్చిపెట్టినట్లైంది. ఏ పార్టీ పూర్తి స్థాయిలో ఇలా ప్రచారం మొదలు పెట్టకపోయినా,ఆ పార్టీ ప్రచారం లాక్‌డైన్ ఎత్తివేయక ముందునుంచే ప్రచారం మొదలు పెట్టింది. సానుభూతిని మరింత రక్తికట్టించుకునేందుకు తాపత్రయ పడుతోంది. దళితబంధును ప్రజలు నమ్మకుండా చేయాలని, దాన్ని మరిపించాలంటే ఏదో ఒకటి చేయాలన్న ఆలోచనతో దుష్ట కార్యక్రమాలకు తెరలేపినట్లు తెలుస్తోంది. అమాయకులైన వారిని ఎంచుకొని వారి ప్రాణాలన ఫణంగా పెట్టే ఆటవిక దుశ్చర్యకు తెరలేపినట్లు చర్చ జరుగుతోంది. దుర్మార్గమైన రాజకీయ క్రీడను ఆడాలన్న కుతంత్రానికి తెరలేపినట్లు తెలుస్తోంది.

# హుజూరాబాద్ తెరాస అభ్యర్థిగా గెల్లు శ్రీనివాస్

మొదటిపేజీ తరువాయి

శ్రీనివాస్ యాదవ్ సేవలందించారు. 2010లో ఉస్మానియా యూనివర్సిటీ టీఆర్ఎస్వీ అధ్యక్షుడిగా గెల్లు శ్రీనివాస్‌ను బాల్క సుమన్ నియమించారు. 2017 నుండి టీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తున్నారు.

**650 కిలోమీటర్లు పాదయాత్ర**

2010, జనవరిలో తెలంగాణ విద్యార్థి మహా పాదయాత్రలో భాగంగా.. గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఓయూ నుంచి కాకతీయ యూనివర్సిటీ మీదుగా 650 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ఈ పాదయాత్రలో వేల మంది విద్యార్థులను భాగస్వాములను చేయడంలో విజయం సాధించారు. 2010 హుజురాబాద్ ఉప ఎన్నికలో స్టూడెంట్ ఇంచార్జి గా బస్సు యాత్ర (ప్రజా చైతన్య యాత్ర)లో పనిచేశారు. 2011, మార్చిలో మౌలాలి రైల్వే స్టేషన్లలో 48 గంటల రైల్ రొఖో ప్రోగ్రాంను వందలాది విద్యార్థులతో కలిసి కేటీఆర్ నాయకత్వంలో విజయవంతం చేశారు. 2011, మార్చి 10న నిర్వహించిన మిలియన్ మార్చ్‌లో టీఆర్ఎస్వీ తరపున భారీ ర్యాలీ నిర్వహించారు గెల్లు శ్రీనివాస్ యాదవ్.

**100కు పైగా కేసులు**

తెలంగాణ మలి దశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న గెల్లు శ్రీనివాస్ యాదవ్‌పై 100కు పైగా కేసులు నమోదు అయ్యాయి. 2001 నుండి నేటి వరకు తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా కీలకపాత్ర పోషించారు. ఉద్యమ సమయంలో రెండు సార్లు జైలుకు వెళ్లిన.. శ్రీనివాస్ చర్లపల్లి సెంట్రల్ జైలులో 36 రోజుల పాటు జైలు జీవితం గడిపారు. 2004 డిసెంబర్ లో విద్యార్థుల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని పెంచాలని డిమాండ్ చేస్తూ నాటి ఆర్థిక మంత్రి రోశయ్య ఇళ్ళు ముట్టడికి ధర్నా నిర్వహించి అరెస్టు అయ్యారు. 2006 సెప్టెంబర్‌లో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో లగడపాటి రాజగోపాల్‌కు వ్యతిరేకంగా ఓయూ విద్యార్థులు జరిపిన నిరసన ర్యాలీలో అరెస్ట్ అయ్యారు.

**శ్రీనివాస్ యాదవ్ తల్లీదండ్రుల నేపథ్యం**

గెల్లు శ్రీనివాస్ యాదవ్ తండ్రి గెల్లు మల్లయ్య వీణవంక మండల స్థాయిలో 1985 నుంచి తెలుగుదేశం పార్టీలో చాలా చురుకైన పాత్ర పోషించారు. గెల్లు మల్లయ్యఅఖిల భారత యాదవ మహాసభ కన్వీనర్ (2000–2005)గా, కొండపాక ఎంపీటీసీ (2001–2005)గా సేవలందించారు. జిల్లా యాదవ సహకార సంస్థ డైరెక్టర్ (పశుసంవర్ధక శాఖ, ఆంధ్రప్రదేశ్)గా ఎన్నుకోబడ్డారు. మల్లయ్య 2004 నుంచి టీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం పిఏసిఎస్ డైరెక్టర్‌గా మరియు రైతు బంధు సమితి కోఆర్డినేటర్ (కొండపాక)గా పనిచేస్తున్నారు. గెల్లు శ్రీనివాస్ యాదవ్ తల్లి లక్ష్మీ హిమ్మత్ నగర్ గ్రామ సర్పంచ్ (టీఆర్ఎస్ పార్టీ) గా సేవలందించారు.

# గెలుపు నాదే

మొదటిపేజీ తరువాయి

**హుజూరాబాద్,నేటిధాత్రి:** హుజూరాబాద్‌లో అభ్యర్థి ఎవరైనా సీఎం కేసీఆర్‌కు బానిసే అని భాజపా నేత ఈటల రాజేందర్ అన్నారు. ఉప ఎన్నికలో గెలుపు కోసం అధికార తెరాస రూ.కోట్లు ఖర్చు పెడుతోందని ఆరోపించారు. హుజూరాబాద్‌లో కుల సంఘాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఈటల మాట్లాడారు. ఎవరెన్ని కుట్రలు చేసినా గెలుపు తనదేనని ధీమా వ్యక్తం చేశారు. బానిస అభ్యర్థులు కావాలా? ప్రజల హక్కులు, ఆత్మ గౌరవం కోసం పోరాడే వ్యక్తి కావాలా? అనేది హుజూరాబాద్ ప్రజలే నిర్ణయిస్తారన్నారు. హుజూరాబాద్ ఎన్నిక ఉపఎన్నిక మాత్రమే కాదని.. ఈ ఎన్నికతో ఇంకెంతమంది రాజేందర్‌లు ప్రశ్నిస్తారోనని సీఎం కేసీఆర్‌కు భయం పట్టుకుందని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేలందరి మీద కేసీఆర్ నిఘా ఉందన్నారు. 2014కు ముందు వరకు సీఎం కేసీఆర్, హరీశ్‌రావు ఆస్తులెంతో ప్రజలందరికీ తెలుసునని ఈటల వెల్లడించారు.

# ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



**నల్లబెల్లి,నేటిధాత్రి:** మండలంలోని పలు గ్రామాల్లో బోనాల పండుగ ను కోవిడ్ 19 నిబంధనలు పాటిస్తూ భక్తులు మాస్కులు ధరించి భౌతిక దూరం పాటిస్తూ పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు గ్రామాల్లో భక్తులు బోనాలు ఎత్తుకొని పోచమ్మ తల్లి తన్మయంతో శివసత్తులు ఎగురుతూ డప్పు చప్పుళ్ళ మధ్య లో రంగరంగా వైభవంగా బోనాలు పోచమ్మ తల్లికి సమర్పిస్తూ మా గ్రామ ప్రజలను మూగ జీవులను పిల్ల పాపాలను పాడి పంటలను సల్లంగా చూడాలి తల్లి అంటూ మొక్కులు సమర్పించు కున్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, పూజారులు ఉప్పునూతల ప్రభాకర్, కొత్తపెల్లి మొగిలి, వైనాల జంపయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది,మహిళలు గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ అభివృద్దే తెరాస లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ టీఆర్ఎస్వీ పట్టణ కార్యదర్శిగా స్వామివారి తీర్థ ప్రసాదాలను అర్చకులు హరీష్ రావుకు అందజేశారు. అనంతరం ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన తెరాస కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెరాసలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ కు ముఖ్యమంత్రి కేసీఆర్ సముచిత స్థానం కల్పించాడని. అయినప్పటికీ పార్టీ విచ్ఛిన్నం చేసేందుకే ఈటల దృష్టి సారించాడని ఆరోపించారు. ముఖ్యమంత్రి తర్వాత అంతటి స్థానాన్ని కల్పించిన కెసిఆర్ నే వంచన చేయాలని చూడడం ఈటల రాజేందర్ కు తగదన్నారు. ఈటల తన వ్యక్తిగత స్వార్థం కోసం భాజపాలో చేరడని. భాజపా రాష్ట్రంలో ఎప్పటికీ రాణించదన్నారు. అభివృద్ధి సంక్షేమానికే అనునిత్యం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచిస్తాడని. ఆ దిశలో ఎక్కడలేని విధంగా రాష్ట్రం లోనే పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శంగా నిలిపాడని అన్నారు. భాజపా కేంద్ర ప్రభుత్వం మాత్రం సామాన్య ప్రజల నడ్డివిరిచేలా నిత్యావసర ధరలు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి మధ్య తరగతి ప్రజలను ఆర్థిక ఇబ్బందులు గురిచేస్తుందని. సామాన్యులకు ఇబ్బంది కలిగే విధంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం పక్కకు ంచితే ఉన్న ప్రభుత్వ రంగాలను సైతం ప్రవేట్ పరం చేస్తూ రిజర్వేషన్లను నిర్వీర్యం చేస్తున్నాడని అన్నారు. రాష్ట్రం లో రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి కెసిఆర్ కిట్లు ఇలాంటి ఎన్నో ఆదర్శవంతమైన పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు చేయూతను అందిస్తున్న తెరాస ప్రభుత్వాన్ని ఉప ఎన్నికలో ఆశీర్వదించి తెరాస అభ్యర్థిగా బరిలో నిల్వనున్న గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను గెలిపించాలన్నారు. గెల్లు శ్రీనివాస్ ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఉద్యమకారుడని. ఉద్యమ సమయంలో ఎన్నో రకాల, ఎన్నోసార్లు జైలు పాలై అతనిపై ఇప్పటికి కూడా 120 కేసులు ఉన్నట్లు చెప్పారు. ఈటల పలు సందర్భాలలో ఎన్నికలకు ఒక ఎకరం అమ్మితే సరిపోతుందని చెప్పేవాడని. 200 ఎకరాలు ఉన్న ఈటలకు 2 గుంటలు మాత్రమే ఉన్న గెల్లు శ్రీనివాస్ కు మధ్య జరుగుతున్న ఈ ఉప ఎన్నిక పోరులో విజయం తప్పకుండా గెల్లు శ్రీనివాస్ కే దక్కుతుందని ధీమాగా చెప్పారు. ఈ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ 4 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేస్తే.. ఇప్పటి వరకు ఒక్క ఇంటి నిర్మాణం కూడా చేపట్టకపోవడం ఈటల రాజేందర్ అసమర్థతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. వ్యక్తికి లాభం జరగడమా. .. వ్యవస్థకు లాభం జరగడమా.. అనేది ప్రజలు ఆలోచించుకోవాలని కోరారు. ఉప ఎన్నికలో గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను గెలిపిస్తే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో 25 లక్షలతో మహిళా సంఘ భవన నిర్మాణాలు కట్టిస్తామన్నారు. ఈటల విధానం... చెప్పేది ఒకటి.. చేసేది మరోలా ఉంటుందని చెప్పారు. ఆయన ప్రజలను పలు రకాలుగా ప్రలోభాలకు గురి చేయాలని చూస్తున్నాడని. ఆయన పెట్టే ప్రలోభాలకు ప్రజలు లోంగరని అన్నారు. ఈటలకు రాజకీయ ఓనమాలు నేర్పిన గురువు కెసిఆర్ అయితే ఆ గురువునే గుండెల పై తన్నాలని చూసే వ్యక్తిత్వం ఈటలదని చెప్పారు. గులాబీ జెండా నీడలో ఎదిగిన ఈటల ఆయన పతనాన్ని ఆయన కోరి తెచ్చుకునట్లు పేర్కొన్నారు. ఇల్లందకుంట ఆలయ అభివృద్ధికి రూపాయలు 10 కోట్లు కేటాయించి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఉప ఎన్నికలో గెల్లు శ్రీనివాస్ యాదవ్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, నన్నపునేని నరేందర్, కోరుకంటి చందర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్,జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ,ఉప ఎన్నికలో తెరాస అభ్యర్థిగా ప్రకటించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎంపీపీ సరిగోమ్ముల పావని తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్టేషన్ ప్రసంగాలు.!

మొదటిపేజీ తరువాయి

తప్పు. అలాంటప్పుడు నువ్వే బాస్ కావాలనుకుంటే ఓ పార్టీ ఏర్పాటు చేసుకోవాలి.

**అది కుదిరేలా లేకనే, పార్టీ ప్రయత్నాలు..?**

కూర్చున్న చెట్టు కొమ్మను నరికితే కిందపడతారు. పార్టీలో చిచ్చు పెట్టి చీల్చాలనుకుంటే బైటకు వెళ్లిపోతారు. ఇది తెలసి కూడా కొత్త కుంపటికోసం ప్రయత్నాలు చేయడం వేరు. కుయుక్తులు పన్నడం వేరు. ముందు పార్టీని వీడి ఎవరు వస్తారో? రమ్మని కోరడం వేరు. అంతే కాని ఇటు పార్టీలో వుంటూనే, మరో వైపు వున్న ఎమ్మెల్యేలను తన వైపు తిప్పుకోవాలని చూస్తుంటే, కేసిఆర్ లాంటి రాజకీయ చాణక్యుడు చేతులు కట్టుకొని కూర్చుంటాడా! అంతే కాదు ఓ వైపు కేటిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయమని చెప్పినట్లే చెప్పి, మరోవైపు గోతులు తీయడం దుష్ట రాజకీయం కాదా? ఏది చేసినా దర్జాగా చేయాలి. అంతే గాని దొడ్డి దారి ఎందుకు?

**ఆత్మగౌరవమా? ఆస్థుల పరిరక్షణా..?**

ఈ ప్రశ్న అందరూ అడుతున్నదే. అందరికీ కనిపిస్తున్నదే. అయినా రాజకీయమన్న తర్వాత రాజకీయ కక్ష సాధింపు చర్యలు వుంటాయన్నది తెలియదా? నీ హయాంలో హుజూరాబాద్‌లో ఎవరి మీద ప్రతాపం చూపించలేదా? అన్యాయాలు చేయలేదా? అని ప్రజలు అడుతున్నారు. ద్వితీయ శ్రేణిని ఎదగకుండా చూసుకోలేదా? దీన్ని అణచి వేత అనరా? ఈటెల రాజేందర్ బాషలో మరేమైనా అంటారా? అని తెరాస నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఆత్మ గౌరవం గురించి ఆకాశమంత ఎత్తు మాటలు చెప్పి, సొంత కుంపటి పెట్టుకుంటాడేమో! అనుకుంటే బిజేపి పార్టీలో చేరినప్పుడే తన స్థాయిని ఎక్కడ తాకట్టుపెట్టుకున్నాడో తేలిపోయింది. అసలు బిజేపిలో చేరిన నాడు ప్రత్యేక విమానం వేసుకొని పోతే, కనీసం ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కూడా పలకరించిన పాపాన పోలేదు. అక్కడ ఆత్మగౌరవం దెబ్బతిన్నట్లు కనిపించలేదా? అప్పుడు కూడా ఆత్మగౌరవం గుర్తుకు వస్తే అక్కడినుంచి నేరుగా ప్రజా క్షేత్రంలోకే వచ్చేవారు. కాని బిజేపిలో ఈటెల చేరేవారే కాదని అంటున్నవారికి ఏం సమాధానం చెబుతారు. ఒకనాడు తెలంగాణ ఉద్యమం కోసం బైటకు వచ్చిన కేసిఆర్ ఒంటరి పోరాటం చేశారు. అంతే గాని బైటకు వచ్చాక తనను రాజకీయంగా ఎదురయ్యే ఇబ్బందులనుంచి పారిపోలేదు. అదీ పట్టుదలకు నిదర్శం. ఎక్కడ కేసులు ఎదురౌతాయో అన్న భయంతో బిజేపిలో చేరి నన్ను చూడండి... నన్ను మరోసారి గెలిపించండి అంటే సరిపోతుందా?

**ఓటు నీకా...బిజేపికా..?**

ఓటు ఎవరికి వేయాలో అన్నదానిని స్పష్టంగా చెప్పలేనప్పుడు అడడం కూడా వృధానే అవుతుంది. తెరాస అడుతున్న ప్రశ్నల ప్రకారం బిజేపి అభ్యర్థిగా బరిలో నిలువనున్న ఈటెల రాజేందర్‌కు ఓటు ఎందుకు వేయాలన్నదానికి స్పష్టమైన సమాధానం చెప్పగలరా?. రైతులు వద్దు వద్దు అంటున్న చట్టాలను బలవంతంగా రైతులు మీద రుద్దుతున్నందకు ఈటెలకు ఓటు వేయాలా అని ప్రశ్నిస్తున్నవారికి ఏం సమాధానం చెబుతారు? అదే రైతులకు ప్రపంచంలో ఎక్కడా ఇవ్వని రైతు బంధు పథకం అమలు చేస్తున్న తెరాసకు ఓటు వేయాలో తేల్చుకోమని తెరాస అంటోంది. అంతే కాదు రైతు బంధు మీద రకరకలా వ్యాఖ్యలు చేస్తున్న ఈటెల రాజేందర్ రైతు బంధు ఎందుకు తీసుకున్నట్లు? ఎందుకు ప్రభుత్వానికి తిరిగి చెల్లించలేదు. ఇక నిత్యం పెంచుకుంటూ పోతున్న పెట్రో డీజిల్ ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నా, అలాగే పన్నులు వడ్డిస్తాం...అయినా ఓటు వేయాలని అడిగే శక్తి వుందా? పెరుగుతున్న ధరలు తగ్గించమని ఎంత అడుగుతున్నా తగ్గని ధరల మోత మోయలేని సామాన్యుడు సతమౌతున్నా సరే మాకే ఓటు వేయమని ఈటెల రాజేందర్ అడుగుతా? సామాన్యులకు ఏం సమాధానం చెప్పి, ఓట్లు అడుగుతారో చెప్పండి అని ప్రశ్నిస్తున్నవారి వైపు కనీసం చూసే అవకాశం వుందా? అందుకే లోబి దగ్గర దాన గుణం ఆశించడం ఎంత తప్పొ, అనువుగాని చోట అధికులమని అనుకోవడం కూడా తప్పే...ఆ తప్పే ఈటెల కొంప ముంచింది. నిండా మునిగినంక గాని సమజ్ కాలేదు. ముందు ఎగదోసే వాళ్లు చానా మంది వుంటరు. కాని వాళ్లు కింద పడ్డప్పుడు ఒక్కరూ కనిపించరు. ఇన్నే రాజకీయంలో ఈ సంగతి తెలుసుకోకపోతివి రాజేంద్ర అనుకుంటున్నరు జనం.

# మాది చేతల ప్రభుత్వం : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు

**వీణవంక నేటిధాత్రి:** మా తెలంగాణ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు వీణవంక లో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నా నియోజకవర్గంలో ఏ ఊరిలో నూ భవనం లేకుండా లేదు వీణవంక మండలంలో ని రెండు గ్రామాలలోని మహిళ భవనాలు ఉన్నాయి. రూ. 4 కోట్లతో వీణవంక మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళా భవనా నిర్మాణం ఆరు నెలల్లో మహిళా భవనాల నిర్మాణం పూర్తి చేస్తాము ఏడేళ్ల క్రితం తెలంగాణ రాకముందు ఎలా ఉంది ఇప్పుడు ఎలా ఉంది అనేది ఆలోచించాలి ఒకప్పుడు కరెంటు ఉంటే వార్త ఇప్పుడు కరెంటు లేకపోతే వార్త పల్లెటూర్లలోనే కాదు వ్యవసాయ రంగానికి కూడా 24 గంటల విద్యుత్ ఇస్తున్నాం తెలంగాణ వస్తే మీ బతుకు చీకటి అవుతుందన్న కిరణ్ కుమార్ రెడ్డి రాజకీయ జీవితం చీకటి అయింది తెలంగాణ ఏర్పడ్డ ఏడాదిలో సీఎం కేసీఆర్ 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇచ్చారు కాలేశ్వరం ప్రాజెక్టు వచ్చాక నీళు పుష్కలంగా ఉంటున్నాయి రైతుబంధు ద్వారా రెండు పంటలకు ఎకరాకు 5 వేల రూపాయలు అందిస్తున్నాం ఢిల్లీ ప్రభుత్వం డీజిల్ ధర పెంచడంతో దున్నే కూలీ పెరిగింది నీటి తీరువా రద్దు చేశాం పేదింటి ఆడపిల్ల పెళ్ళికి లక్ష రూపాయలు ఇస్తున్నాం ఈటెల రాజేందర్ కళ్యాణ లక్ష్మి దండుగ అంటున్నారు పెన్షన్లను రూ. 2016 కి పెంచాం అభయహస్తం డబ్బులు కట్టిన వాళ్లకు మిత్తితో సహా ఇచ్చి.. రూ. 2 వేల పెన్షన్ మంజూరు చేస్తాం.సీఎం కెసిఆర్ ప్రతి మంత్రికి 4 వేల ఇండ్లు ఇచ్చారు హుజరాబాద్ నియోజకవర్గానికి కూడా నాలుగు వేల ఇళ్లు మంజూరయ్యాయిఈ నియోజకవర్గంలో ఎందుకు చేయలేదో



మీరంతా ఆలోచించాలి ఇంకా ఈ నియోజకవర్గంలో 4 వేల ఇండ్లు పెండింగులో ఉన్నాయిఅసంపూర్తిగా ఉన్న 4 వేల ఇండ్లును కట్టించే బాధ్యత నాది వాటితో పాటు కూలిపోయిన, శిధిలావస్థలో ఉన్న వారికి ఇళ్లు కట్టిస్తాం పోయిన ఏడాదే ఇండ్లు కట్టాల్సి ఉన్నా.. కరోనా వల్ల కట్టలేకపోయాం సొంత జాగాలో ఇల్లు కట్టుకునే వారికి పదివేల కోట్ల రూపాయలు బడ్జెట్ లో పెట్టామ్.. త్వరలోనే మొదలు పెడతాంఇంకా రెండేళ్లు మా ప్రభుత్వమే ఉంది.. ఇచ్చిన ఏ మాట కూడా తప్పలేదు రైతు రుణ మాఫీ రూ. 50 వేల లోపు అప్పు ఉన్న వాళ్లకు ఆగస్టు 15న అకౌంట్లో డబ్బులు వెయ్యబోతున్నాం రూ. 50 నుంచి లక్ష లోపు అప్పు ఉన్న వాళ్లకు కూడా అతి త్వరలోనే చేస్తాం ఢిల్లీలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలు ఊడగొడుతోంది

# డీఎస్పీని కలిసిన ఎంపీడీవో



కాటారం,నేటిధాత్రి: నూతనంగా బాధ్యతలు చేపట్టిన కాటారం ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు బుధవారం కాటారం డీఎస్పీ బోనాల కిషన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. డిఎస్పీకి పూలబొకే అందించారు. ఆయన వెంట ఎంపీవో మల్లికార్జున్ రెడ్డి ఉన్నారు..

# పద్మశాలి బంధు అమలు చేయాలని ర్యాలీ

**శాయంపేట,నేటిధాత్రి:** స్వతంత్ర ఉద్యమం నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ముందుండి పోరాడిన పద్మశాలీలు, దేశంలో వ్యవసాయం తర్వాత పెద్దగా వెలుగొందుతున్న చేనేత వస్త్ర పరిశ్రమ మానవ మనుగడను హుందాగా తీర్చిదిద్దడానికి బట్టలు నేసిన నేతన్నలు చాలీచాలని వేతనాలతో ఈరోజు దయనీయ స్థితిలో ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పద్మశాలి బంధు పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి పద్మశాలి కుటుంబానికి 10 లక్షల రూపాయలు అందజేయాలని పద్మశాలి మండల నాయకులు వంగరి సాంబయ్య అన్నారు. పద్మశాలి కులస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ హరికృష్ణకు మెమోరండం సమర్పించారు.



ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు మామిడి శంకర్ లింగం, దాసరి రమేష్, రవి, సుదర్శన్, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# దళిత వాడల్లో సర్వే పరిశీలన

**కాటారం,నేటిధాత్రి:** ఎస్సి, ఎస్టీ వాడల్లో మౌళిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ఆదేశించడంతో కాటారం మండలంలోని శంకరంపల్లి ఎస్సి, వాడలో పంచాయతీ అధికారులు నిర్వహిస్తున్న సర్వే తీరును ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు ఎంపీటీసీ బండం రాజమణితో కలిసి బుధవారం పరిశీలించారు. వాడల్లో అవసరమైన మౌళిక వసతుల వివరాలను నమోదు చేయాలని పంచాయతీ అధికారులకు, వార్డు సభ్యులకు సూచించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి వసతి, పలు మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు.



ఈ కార్యక్రమంలో దళిత బంధు ఎఫ్ఏసీ రవీందర్, పంచాయతీ కార్యదర్శి హరిశ్రీ, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

నేటిధాత్రి
Page : 4
12-08-2021 గురువారం

# నర్సంపేటలో దళిత బంధు పథకాన్ని అమలు చేయాలి



- హుజూరాబాద్ లో ఓటమి భయంతో దళితబంధు పథకం
- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్

**నర్సంపేట,నేటిధాత్రి :** హుజురాబాద్ ఉప ఎన్నికల కంటే ముందే నర్సంపేట నియోజకవర్గం లో దళిత బంధు పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అమలు చేయించాలని నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేముల డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వేముల ఇంద్రదేవ్ మాట్లాడుతూ హుజూరాబాద్ లో జరిగే ఉపఎన్నికకు ముందే నర్సంపేట నియోజకవర్గంలోని దళిత కుటుంబాలకు దళితబంధు అమలు చేయాలని లేదంటే అధికార పార్టీ నుంచి ఈప్రాంతానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రాజీనామా చేయాలని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. హుజూరాబాద్ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే దళితబంధు ప్రకటించిన కేసీఆర్ హుజురాబాద్ లో ఒక్క దళిత కుటుంబానికి పదిలక్షల రూపాయల చొప్పున ఇస్తామని ప్రకటించడం సరికాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే దళితులకు ముఖ్యమంత్రి పదవి అని చెప్పి మోసం చేసిన ప్రభుత్వం చివరకు ఉప ముఖ్యమంత్రి కూడా దళితులకు ఉండకూడదని మోసం చేసిన ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం కాదా అని, దళితులకి మూడు ఎకరాలు భూమి అని, ఇంటికో ఉద్యగమని చెప్పి నిరుద్యోగులను మోసం చేయడం వల్ల ఇప్పటికి నిరుద్యోగ ఆత్మహత్యలు ఆగడం లేదని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక పట్టించుకోని కెసిఆర్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు ఇంద్రదేవ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుదు రూపిక శ్రావణ్ కుమార్, నెక్కొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మహిపాల్ రెడ్డి ,నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం, సురేష్ ,నర్సంపేట బ్లాక్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మినేని భరత్ రెడ్డి, శ్రీరామోజు మురళీ, సింగం ప్రశాంత్, ఈదూనూరి దిలీప్ పొలిశెట్టి బానుప్రకాష్,, బండి శివకుమార్ ,చిప్ప నాగ ,జన్ను మురళీ, కీసరి అజయ్, రాంపెల్లి శ్రావణ్, మెడెం ఎల్లగౌడ్ ,మంద చింటు ,మెరుగు శ్రీకాంత్ ,గద్ద అఖిల్, ములుకల మనీష్ ,అల్లపురం ప్రదీప్ ,మల్లికంటి సాయికుమార్, పల్సా ప్రశాంత్, మేకల రాజు ,జెడల రాహుల్, కోల నరేష్ ,దేశీ సాయిపాటేల్ ,బాల్నే ప్రశాంత్, భూక్య ప్రవీణ్, రాథోడ్,అన్వేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో రాజకీయ నాయకుల జోక్యం వద్దు




**భూపాలపల్లి,నేటిధాత్రి:** సింగరేణి రక్షణ కార్మిక వర్గ – పరిరక్షణకై సింగరేణి వ్యాప్తంగా అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు చేపట్టిన 48 గం.ల నిరవధిక నిరాహార దీక్షలో2 రెండవ రోజు కొనసాగుతుంది. బుధవారం భూపాలపల్లిలో జీఎం ఆఫీస్ ముందు ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కొరిమి.రాజ్ కుమార్ ఆధ్వర్యలో నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజ్ కుమార్ మాటాడుతూ కార్మిక వర్గ శ్రేయస్సు కోసం ప్రాణార్పన చేసిన గొప్ప నాయకులు ఉన్న సంఘం ఏ ఐ టి యు సి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తెరాస ప్రభుత్వం గెలిచి సింగరేణిలో ప్రోటోకాల్ పేరుతో రాజకీయ జోక్యం పెరిగిందని దానివల్ల సింగరేణి ప్రతిష్ట కోల్ ఇండియా లెవెల్ లో ప్రతిష్ట దెబ్బతింటుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం అధికారంలోకి వచ్చి గడిచిన 7సం.ల కాలంలో సింగరేణి గుర్తింపు సంఘమైన టీబీజీకేఎస్ సంఘం సింగరేణిలో ఏ ఒక్క రోజు కార్మిక హక్కుల పై వారి సమస్యలపై మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సింగరేణిలో ఉత్పత్తి, ఉత్పాదకత,లాభాలు పెరుగుతున్నప్పటికీ కొత్త బావులు తవ్వకుండ క్రమంగా కార్మికుల సంఖ్యను తగ్గిస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాకముందు 36 అండర్ గ్రౌండ్ గనులు,6 ఓపెన్ కాస్ట్ (ఓసి) గనులు, సుమారు 75,000 మంది కార్మికులు ఉండేవారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 20 ఓసి లు,25 అండర్ గ్రౌండ్ గనులు ఉన్నాయని అంటే ఓపెన్ కాస్టు ల ను ప్రభుత్వం ప్రోత్సహిస్తూ కార్మికులను తగ్గిస్తున్నారని మండిపడ్డారు. ఈ 2021 చివరి వరకు 2 అండర్ గ్రౌండ్ బావులు మూసివేసే సూచనలు కనిపిస్తున్నాయని ఆయన వివరించారు. మరొక పక్క సింగరేణిలో ప్రైవేట్ కాంట్రాక్టర్లను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం గనులను లీజ్ కి ఇచ్చి ప్రక్రియ చేపడుతుందని తెలిపారు. సింగరేణిలో టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగాగెలిచి 8 సంవత్సరాలు గడిచిన నిర్ణయాత్మక సమావేశాలు ఎన్ని జరిపారో చెప్పాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఆంధ్రా పాలనలో తెలంగాణ బొందల గడ్డ అవుతుందని ఓసీలు వద్దని చెప్పినా కెసిఆర్ ఓ సి ల ను ప్రోత్సహిస్తూ సంస్థ మనుగడను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. స్వరాష్ట్రంలో ఓసీలు ఉండవని వాటి వద్ద వద్ద కుర్చీ వేసుకుని కూర్చుంటా అని చెప్పిన కెసిఆర్ ఏరోజు కూడా కార్మికుల సంక్షేమం కోసం అడిగిన సందర్భం లేదన్నారు. సింగరేణిలో ముఖ్యమంత్రి కెసిఆర్, కవిత జోక్యం ఏంటని ప్రశ్నించారు. గుర్తింపు సంఘం ప్రమేయం లేకుండానే జీవోలు ప్రకటనలు చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులకు తెలియడం లేదా అనిగుర్తు చేశారు . ప్రభుత్వ జోక్యం తో సింగరేణి లో ఉన్న డబ్బులను ఇతర నియోజక వర్గాల అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారని ఈరోజు సింగరేణి దివాలా తీసే ఆ విధంగా ప్రభుత్వం తీరు ఉందన్నారు. ఇప్పటికైనా టీబీజీకేఎస్ నాయకులు కార్మిక వర్గ శ్రేయస్సు కోసం పని చేయాలని ఈ సందర్భంగా రాజ్ కుమార్ సూచించారు. చంద్రబాబు హయాంలో కేవల్ మహేంద్ర,కొమురయ్య నాయకత్వములో సాధించిన లాభాల వాటని పర్సంటేజ్ పెంచి మేమే సాధించాము అని గొప్పలు చెప్పున్నారని ఎంతసేపు కెసిఆర్,కవిత సింగరేణిలో అన్ని సాధించామని చెప్పుకొనే చెప్పుకునే టీబీజీకేఎస్ నాయకులకు సిగ్గు ఉంటే మీరు గుర్తింపు సంఘం నాయకులైతే కార్మికుల కోసం ఏం చేశారో చెప్పాలని అన్నారు. దాదాపు 75 సంవత్సరాలు కార్మికుల,కార్మిక వర్గ శ్రేయస్సు కోసం పోరాడేది ఏ ఐ టి యు సి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాత్రమేనని రాజ్ కుమార్ గుర్తుచేశారు. దీక్ష ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కమిటీ మెంబర్ నూకల చంద్రమౌళి, ఏ సత్యనారాయణ, బి కొమురయ్య,పి ఐలయ్య, మాటేటి శ్రీనివాస్, ఎండి హైమత్ ఖాన్, కే తిరుపతి రెడ్డి, బెల్లం శ్రీనివాస్, ఎల్ శంకర్, జోగేష్ ,పి కృష్ణ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సొమ్ము ఒకరిది సోకు ఒకరిది

**రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డ బిజెపి నాయకులు**



**నెక్కొండ,నేటిధాత్రి:** మండలంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ రాజ్ కుమార్ కు వినతి పత్రాన్ని నెక్కొండ మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు దామరచర్ల రామారావు ఆధ్వర్యంలో అందజేశారు . ఈ సందర్భంగా దామరచర్ల రామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సబ్సిడీ ద్వారా అందించే రేషన్ బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే అన్నట్టుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఫోటో పెట్టి ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టుకోవడం టిఆర్ఎస్ పార్టీ అరాచకానికి నిదర్శనమని కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రతి ఒక్క అభివృద్ధి పనులలో రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం సొమ్మొకడిది సోకొకడిది లాగా ప్రవర్తిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని వెంటనే చౌక ధరల దుకాణాల వద్ద భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు శ్రీరంగం శ్రీనివాస్, తమిళ్ నాయక్, దరావత్ రమేష్, పటాన్ యాకుబ్, రత్నయ్య ,దేవేందర్, సతీష్ రావు, బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందిపై దాడి



- మల్టీపర్పస్ వర్కర్స్‌పై చేయిచేసుకుంటే ఊరుకోం
- మల్టీపర్పస్ యూనియన్ అధ్యక్షుడు యకయ్య

**ఖానాపురం నేటిధాత్రి:** మండలంలోని రంగాపురం గ్రామానికి చెంది న మల్టీపర్పస్ వర్కర్స్ శ్రీనివాస్ పై దాడి చేసిన సంఘటన రంగాపురం గ్రామం లో చోటుచేసుకుంది, గ్రామపంచాయతీ వీధులలో దోమల మందు ను పంపు ద్వారా కొడుతున్న క్రమంలో, కందిక యాకయ్య తండ్రి పేరు కొమ్మలు అనే వ్యక్తి, మీరు దోమల మందు ఎవరు చెబితే కొడుతున్నారని ఎందుకు కొడుతున్నారని మాట్లాడి ఆటోలో ఉన్నటువంటి మిషిన్ ని ఆపి తోటి వర్కర్లను అవమానకరంగా దూషించడం కాకుండా నన్ను కింద పడేసి కొట్టినందుకు శారీరకంగా మానసికంగా నన్ను ఇబ్బంది పెట్టడం జరిగిం ది. అని తెలిపారు. నన్ను కొట్టిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, మండల ప్రజా పరిషత్ అధికారి ఎంపీడీఓ సుమనవాణి కి మొమోరడం ఇవ్వడం జరిగింది. అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల మల్టీపర్పస్ యూనియన్ అధ్యక్షులు యాకయ్య, ఉపాధ్యక్షులు ఈశ్వర్ ,కార్యదర్శి ఎస్కె సుభాన్, కోశాధికారి ఉపేందర్, సురేష్ వెంకన్న, సాంబయ్య, మహిళా వర్కర్స్ కూడా పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు రాజీనామా చేయాలి

**ఏఐసీసీ సభ్యులు బక్క జడ్సన్**



**కాజీపేట,నేటిధాత్రి:** ఉమ్మడి జిల్లా అభివృద్ధిలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులు వెంటనే రాజీనామాలు చేయాలని ఏఐసిసి సభ్యులు బక్క జడ్సన్ డిమాండ్ చేశారు. బుధ వారం కాజీపేటలోని మీడియా పాయింట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పడం లో చట్టసభలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు ఎమ్మెల్యేలు తీవ్రంగా విఫలమయ్యారని ధ్వజం ఎత్తారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏ విధంగా రాజీనామాలు చేశారో, అదేవిధంగా కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ సాధనకై ప్రజా ప్రతినిధులు చిత్తశుద్ధితో రాజీనామాలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఓవైపు నిరుద్యోగంతో యువకులు ఆత్మబలిదానాలు చేసుకుంటున్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండడం సిగ్గుచేటని, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పడిన ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని అన్నారు. వరంగల్ నగర కార్పొరేషన్ ఎన్నికల ముందు టిఆర్ఎస్ ప్రభుత్వం కోచ్ ఫ్యాక్టరీ సాధనకై ఉద్యమాలు చేస్తున్నామంటూ ప్రజలను నమ్మించి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. హుజూరాబాద్ ఉప ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ దళిత బందు అంటూ మోసం చేస్తున్నారని, దళితులపై నిజంగా ప్రేమ ఉంటే దళితబందును రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని అన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, రాష్ట్ర ప్లానింగ్ కమిటీ వైస్ చైర్మన్ బోయినిపల్లి వినోద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యేలు, ఎంపీలు జిల్లా అభివృద్ధికి వెంటనే రాజీనామా చేయాలని, అప్పుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బండారి జనార్దన్, నక్క సుధాకర్ బాబు, మేకల ఉపేందర్, ఇప్ప శ్రీకాంత్, టీడీ జోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా కాలనీ ఇళ్లలోకి కొండచిలువ



**ఖానాపురం నేటిధాత్రి:** మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో ఇంద్రకాలనీలోకి కొండచిలువ రావడంతో ప్రజలు అందరూ భయభ్రాంతులయ్యారు, ఇందిరా కాలనీ వాసులు వెంటనే అదే కాలనీకి చెందిన కళ్ళేబోయిన గంగుల్ని పిలవడంతో, ఆ కొండచిలువను పట్టుకోవడం జరిగింది. అనంతరం అడవిలో కనపడే కొండచిలువ ఊరిలోకి రావడంతో కాలనీ వాసులు అందరూ దగ్గరుండి చూశారు. వెంటనే నేటిధాత్రి విలేకర్ ప్రవీణ్ (ఎఫ్ఆర్ఓ) రేంజ్ ఆఫీసర్ రమేష్ కు ఫోన్ చేయగా వెంటనే స్పందించి వారి సిబ్బంది మోకాళ్ళ శ్రీను వచ్చి ఆ కొండ చిలువను గోనె సంచిలో వేసుకొని తీసుకువెళ్లారు, ఈ కార్యక్రమంలో గంగుల్,మోకాళ్ళ నందీప్,పోలు రవి,నంతోష్,నందీప్, శేఖర్, సరిత,చాలామంది ఇందిరా కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బీజేపీ కిసాన్ మోర్చా సత్యగ్రహ దీక్ష



**వేలేరు,నేటిధాత్రి:** రైతాంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం సత్యగ్రహ దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి రాజు యాదవ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రూ.1 లక్ష రూపాయల రైతు రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణ లో అమలు చేయాలని కోరారు. వ్యవసాయ యంత్ర పరికరాల పై కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలను ఎత్తివేయడం దుర్మార్గం అని అన్నారు. నకిలీ విత్తనాలు అరికట్టేందుకు ఐపీఎస్ స్థాయిలో అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న భూసార పరీక్షలను రాష్ట్రంలో ప్రతి గ్రామాన అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కారం రాజిరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు వెన్నం సంతోష్ రెడ్డి, బైరి కుమార్, దొంత లక్ష్మీ నారాయణ, సీత సంపత్, ముద్దసాని వీరన్న , విజయ్ , చందు , ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ నేతల సంబరాలు

**గెలుపు ఖాయం: కొమ్ము రమేష్ యాదవ్**



**నెక్కొండ,నేటిధాత్రి:** హుజురాబాద్ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలుపు ఖాయమని ఉద్యమకారుడు శ్రీనివాస్ యాదవ్ కు హుజురాబాద్ టికెట్ కాయం చేయడంతోనే గెలుపు ఖాయమైందని నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో వీణవంక మండలంలో పెద్ద ఎత్తున బాణసంచా పేరుస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కొమ్ము రమేష్ యాదవ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో కష్టపడిన ప్రతి వారికి గుర్తింపు ఉంటుందని అన్ని సామాజిక వర్గాలను కలుపుకుపోయే పార్టీ టిఆర్ఎస్ మాత్రమే అని శ్రీనివాస్ యాదవ్ కు హుజురాబాద్ టికెట్ ఇవ్వడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి శివకుమార్ ,మాతంగి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడిఏ శ్రీనివాసరావు అవినీతిపై విచారణ చేపట్టాలి




**దుగ్గొండి,నేటిధాత్రి:** నర్సంపేట ఏడిఏ శ్రీనివాసరావు అవినీతిపై విచారణ చేపట్టాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి , ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు తిరుపతి, ఏఐకెఎఫ్ జిల్లా నాయకులు నాగెల్లీ భాస్కర్ లు డిమాండ్ చేశారు. నర్సంపేట ఏ డి ఏ శ్రీనివాస్ రావు వ్యవసాయ పనిముట్లు , విత్తనాలు, ఎరువులు, పలు అంశాల పట్ల అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని జిల్లా ఉన్నత అధికారులు విచారణ చేపట్టి ఆయన ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో పలు సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి మహిళ సంఘాల నాయకులు భూమా అశోక్ ,మోడెమ్ శ్రీలత, కూనూర్ సతీష్ కుమార్, నగేష్ ,మేక దేవేంద్ర, అనిత, విజయ ,కుమారస్వామి ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎంఆర్‌పిఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



**చెన్నారావు పేట,నేటిధాత్రి:** మండలంలోని తిమ్మరాయన్ పహాడ్ గ్రామంలోని ఎస్ సి కాలనీలో టి ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని నర్సంపేట డివిజన్ టి ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జి వద్దురి కుమారస్వామి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల పెల్లి ఉప్పలయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈసందర్భంగా వద్దురి కుమారస్వామి మాట్లాడుతూ దళితులకు మూడు ఏకరముల భూమి అందించాలలి డప్పు కు చెప్పు పింఛన్లు మంజూరు చేయాలి దళిత బంధు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని అన్నారు గౌరవ అధ్యక్షులు మంద రాజు అధ్యక్షుడు కొమ్ముల భాస్కర్ ఉపాధ్యక్షుడు మినుముల రాజేష్ కార్యదర్శి మంద నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద చిన్నిఅధికార ప్రతినిధి జన్ను రాజు పసునూరి రాజేందర్ చిన్న బాబు బలస్వామి కొమ్మలు ప్రవీణ్ ఈ సందర్భంగా కొమ్ముల భాస్కర్ మాట్లాడుతూ నాయొక్క ఎన్నికకు సహకరించిన వారికి మన మాదిగ సంఘానికి ఎల్లపుడు అందుబాటులో ఉంటానని అన్నారు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష రూపాయల రుణమాఫీ వెంటనే చేయాలి



**దామెర నేటిధాత్రి:** మండల కేంద్రంలో భారతీయ జనతా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మెరుగు సంపత్ ,ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ నందు నిరసన చేసిన బిజెపి నాయకులు, టిఆర్ఎస్ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులందరికీ ఏలాంటి షరతులు లేకుండా ఒక లక్ష రూపాయలు వరకు ఉన్న పంట రుణాలు మాఫీ చేస్తాం అని ఎన్నికలలో హామీ ఇచ్చిన రైతుల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చి కెసిఆర్ నేటికీ రైతులకు పంట రుణాలు మాఫీ చేయలేదు వెంటనే లక్ష రూపాయల వరకు పంట రుణాలను ఏకకాలంలో రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దామెర గ్రామ సర్పంచ్,జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీ రామ్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గంకిడి బుచ్చిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ మాదారపు రతన్ కుమార్,దామెరుపుల నాగరాజు,దేవేందర్,మెరుగు శీను,వంగ నాగరాజు,ఎక్కలదేవి రమేష్,దామెర సుమన్ మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రతి దళిత కుటుంబానికి రూ 10 లక్షలు ఇవ్వాలి

**: ఎంఎస్‌పి జాతీయ నేత వేల్పుల సూరన్న**



**దామెర,నేటిధాత్రి:** మదళిత బంధు పథకం ద్వారా ఆగస్టు 15 లోగా హుజూరాబాద్ లోని ప్రతి దళిత కుటుంబానికి అలాగే ఆగస్టు 31 లోగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పుట్ట భిక్షపతి అధ్యక్షతన దామెర మండల కేంద్రంలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ దీక్షలు ఈ నెల 15 వరకు కొనసాగుతాయని, ఈ దీక్షలను పూలమాలలు వేసి ప్రారంభించిన మహాజన సోషలిస్టు పార్టీ ఏం ఎస్ పి జాతీయ నేత వేల్పుల సూరన్న మాట్లాడుతూ,కేసీఆర్ గడిచిన ఏడూ ఏండ్ల పాలనలో దళితులను తీవ్రంగా మోసం చేయడం జరిగింది. దళిత ముఖ్యమంత్రి, మూడు ఎకరాల భూమి ,సబ్ ప్లాన్ నిధులు,125 అడుగుల విగ్రహం అని హామీ ఇచ్చి మోసం చేయడం జరిగింది. ఈ సారి మళ్ళీ మోసం చేయడానికే దళిత బంధు పథకం తెరపైకి తీసుకొచ్చారు. నిజంగా కేసీఆర్ కి చిత్తశుద్ధి ఉంటే మాటలు చెప్పకుండా ఆచరణలో చిత్తశుద్ధితో చూపెట్టి రాష్ట్రంలోని ప్రతి దళిత కుటుంబానికి రూ 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని హుజూరాబాద్ కే పరిమితం చేయవద్దని అన్నారు. ఈ నెల 15 లోగా హుజూరాబాద్ లో పూర్తి చేసి ఈ నెల 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతు బంధు ఏ విధంగా పకడ్బందీగా అమలు చేస్తున్నారో దళిత బంధు కూడా అలాగే అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షకు సంఘీభావం ప్రకటించిన దామెర గ్రామ సర్పంచ్ , వరంగల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు, గురిజాల శ్రీ రామ్ రెడ్డి, మాట్లాడుతూ కేసీఆర్ దళిత ద్రోహి, కేవలం ఓట్ల లబ్ది కోసమే పథకాలు ప్రవేశపెడుతున్నాడు, తెచ్చుకున్న తెలంగాణను దిగజార్చిన దుర్మార్గ చరిత్ర కేసీఆర్ ది అని అన్నారు. మంద కృష్ణ చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు పాముల సుబ్బన్న , ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ, జాతీయ ప్రధాన కార్యదర్శి బొర్ర భిక్షపతి మాదిగ, ఎం ఎస్ ఎఫ్ కే యు ఇంచార్జి వడ్డేపల్లి మధుకర్ మాదిగ, గోవిందు వెంకటస్వామి,గోల్కొండ శ్రీనివాస్,గడ్డం రమేష్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
12-08-2021 గురువారం

# రేవంత్ రాకతో టీఆర్ఎస్ ఆటలకు చెల్లు

**కాజీపేట, నేటిధాత్రి:** రేవంత్ రెడ్డి రాకతో టీఆర్ఎస్ పార్టీ ఆటలకు కాలం చెల్లడం ఖాయమని జనగామ డీసీసీ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి విమర్శించారు. బుధవారం కాజీపేటలోని మీడియా పాయింట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత గిరిజన ఆత్మ గౌరవ దండోరా యాత్రకు లక్షమందికి పైగా జనాలు హాజరైతే పది వేల మంది వచ్చారని చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. బాల్క సుమన్ దళిత బిడ్డలకు అండగా ఉంటారో, దొర పోకడలకు అండగా ఉంటారో జవాబు చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని జైలుకు పంపిస్తామని టీఆర్ఎస్ నాయకులు వ్యాఖ్యానించడం హాస్యాస్పదం అని, ప్రశ్నించే గొంతుకలను బందించాలని చూస్తే వెలగొంతుకలు పుట్టుకు వస్తాయని హెచ్చరించారు. సీఎం కేసీఆర్ అబద్ధాల, అసత్యాల ముఖ్యమంత్రి గా రికార్డు ను సొంతం చేసుకున్నారని, నిజంగా దళితులపై చిత్తశుద్ధి ఉంటే దళిత బంధు ను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలు రెండూ ఒక్కటేనని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి రావడం తథ్యమని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవిందర్ యాదవ్, విజయశ్రీ రజాలీ, టీపీసీసీ కార్యదర్శి సయ్యద్ రజాలీ, సందేల విజయ్, సత్యవరం మధుకర్, మద్దెల శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కళాశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ బహుకరణ

**సుబేదారి,(హన్మకొండ ),నేటిధాత్రి:** సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కు "ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డ్" ( ఐ ఎస్ ఓ) సర్టిఫికెట్ను బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయము ఉపకులపతి ఆచార్య టి రమేష్, రిజిస్టార్ ఆచార్య వెంకట్ రామ్ రెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య తాళ్లపల్లి మనోహర్ కు ఐ ఎస్ ఓ సంస్థ అధికారి శివయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య టి రమేష్ మాట్లాడుతూ ఐ ఎస్ ఓ సర్టిఫికెట్ కళాశాల కు రావడం ఇది రెండవ సారి అని విద్యా సంస్థలకు ఐ ఎస్ ఓ సర్టిఫికెట్ దోహదపడుతుందని, కళాశాలలోని బోధన పరిశోధన తదితర అంశాలను పరిగణలోనికి తీసుకొని సమస్త సర్టిఫికెట్ను అందజేసింది అని వి సి పేర్కొన్నారు. రిజిస్టర్ ఆచార్య వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ ఐ ఎస్ ఓ గుర్తింపు కళాశాలకు ఎంతో గర్వకారణమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య టి మనోహర్ మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన ఐ ఎస్ వో సంస్థ బృందం కళాశాలలోని బోధన పరిశోధన మౌలిక వసతుల కల్పన ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్, కళాశాల పచ్చదనం పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించిన తర్వాత ఐ ఎస్ ఓ సంస్థ ఆర్ట్స్ కళాశాలకు ఐ ఎస్ ఓ గుర్తింపు సర్టిఫికెట్ను ప్రకటించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలత, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిష్టయ్య, కళాశాల అధ్యాపకులు డాక్టర్ అంజన్ రావు, డాక్టర్ మంద శ్రీనివాస్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ బిక్షపతి,



డాక్టర్ మల్లేష్, డాక్టర్ నాగయ్య, డాక్టర్ సురేష్, డాక్టర్ దశరథం, కళాశాల పౌర సంబంధాల అధికారి డాక్టర్ . ఆర్ ఆదిరెడ్డి , డాక్టర్ పని, డాక్టర్ గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిష్కల్మషమైన దేశభక్తుడు బత్తిని మొగిలయ్య గౌడ్

- బత్తిని మొగిలయ్య గౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరైన బల్దియా మేయర్ గుండు సుధారాణి

**వరంగల్, నేటిధాత్రి :** నిష్కల్మషమైన దేశభక్తుడు బత్తిని మొగిలయ్య గౌడ్ అని బల్దియా మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. బుధవారం బల్దియా పరిధి 25 వ డివిజన్ లక్ష్మీ టాకీస్ ప్రాంతంలో గల మొగిలయ్య హాల్ లో బత్తిని మొగిలయ్య గౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథి గా హాజరై మొగిలయ్య చిత్ర పటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. అనంతరం తీగల జీవన్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ మొగిలయ్య గౌడ్ జీవితం భావితరాలకు స్ఫూర్తి దాయకమని,అట్టి మహనీయుని విరోచితత్వం గురించి ఫౌండేషన్ వారు ముద్రించిన కరపత్రం లో ఆయన పోరాట పటిమను తెలిపారని,ఇలాంటి అంశాలు యువతలో పోరాట స్ఫూర్తిని కల్గిస్తాయని,ఆనాడు నిరంకుశ నిజాం ప్రభుత్వం లో ఖిలా వరంగల్ ప్రాంతం లో జాతీయ జెండా ఎగురవేసిన ఘనత ఆయనకే దక్కుతుందని,అరెల్లి బుచ్చయ్య గౌడ్ కూడా కార్పొరేషన్ భవనం వరంగల్ లో ఏర్పాటుకు కృషి చేశారని,ప్రజా సమస్యల పరిష్కారానిక్ కృషి చేసిన వ్యక్తులను ప్రజలు చిరస్థాయిగా గుర్తుపెట్టుకుంటారని,స్థానిక శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ సహకారంతో ఇట్టి భవన పునరాభివృద్ధి తనవంతు కృషి చేస్తానని,వరంగల్ సమగ్ర అభివృద్ధి జరగాలని కాంక్షించి ముఖ్యమంత్రి ప్రత్యేకం గా వరంగల్ జిల్లాను ఏర్పాటు చేస్తూ ఇటీవల నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఈ సందర్భం గా సి.ఎం.కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు మొగిలయ్య గౌడ్ విరోచితత్వం గురించిన చరిత్రను ప్రపంచ వ్యాప్తం చేయడానికి కృషి జరగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్,రచయిత కట్టగని రవీందర్ గౌడ్,కూడా డైరెక్టర్ చిర్ర రాజు ,గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జనాగం శ్రీనివాస్ గౌడ్,కరాటే ప్రభాకర్,మడిపల్లి కృష్ణా గౌడ్ పాల్గొన్నారు.



# 13వ తేదీన కాసం పుల్లయ్య షాపింగ్ మాల్ ప్రారంభం




సుబేదారి (వరంగల్ అర్బన్) నేటిధాత్రి: వరంగల్ లో నూతన ఒరవడితో సరికొత్త డిజైన్లతో ఓరుగల్లు ప్రజల కొరకు నూతన వెడ్డింగ్ షాపింగ్ మాల్ ను రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ ,వెండితెర సౌందర్య కాజల్ అగర్వాల్ తో ప్రారంభిస్తున్నట్లు కాసం పుల్లయ్య షాపింగ్ వెడ్డింగ్ మాల్ ను వీరితో ఆవిష్కరిస్తున్నట్లు షాపింగ్ మాల్ అధినేత ఓం నమశ్శివాయ తెలిపారు. అతిథులుగా కెప్టెన్ లక్ష్మీకాంతరావు, పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ చీఫ్ విప్ వినయ భాస్కర్ ,వరంగల్ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్, డాక్టర్ బండ ప్రకాష్ తో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు వరంగల్ మేయర్ గుండు సుధారాణి ,డిప్యూటీ మేయర్ రిజ్వాన ,తదితరులను ఆహ్వానించినట్లు కాసం పుల్లయ్య షాపింగ్ మాల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఓరుగల్లు మహిళాలోకం నూతన షాపింగ్ మాల్ ను సందర్శించాలని ఆయన తెలిపారు.

# దళిత మహిళా న్యాయవాదికి అన్యాయం

**వరంగల్ జిల్లా,నేటిధాత్రి:** హన్మకొండలోని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఆఫీస్లో జిల్లా చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ అన్ని విధాలుగా అర్హులైన దళిత న్యాయవాదిని పక్కనపెట్టి, పోక్సో కోర్టులో మహిళా న్యాయవాదులను నియమించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, నిబంధనలను తుంగలో తొక్కి క్రిమినల్ కేసులున్న మరో న్యాయవాదినీ నియమిస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేసినారు. కానీ పోక్సో కోర్టులో మహిళా న్యాయవాది ఉంటే మహిళలకు , చిన్నారులకు సమాజానికి తోడ్పడే విధంగా ఉంటుంది న్యాయం చేయాల్సిన న్యాయవాదులకు ఇంతటి తీవ్ర అన్యాయం జరుగుతుంటే సామాన్యుల పరిస్థితి ఏంటి. జిల్లా జడ్జి ని కొట్టి క్రిమినల్ కేసుల పాలైన వారిని నియమించారు. అర్హులైన మహిళా న్యాయవాదిని నియమించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.



# కలెక్టరేట్‌లో పనిచేయని లిఫ్టులు

**ఇబ్బంది పడుతున్న వికలాంగులు,వృద్ధులు**

**సుబేదారి( వరంగల్ అర్బన్) నేటిధాత్రి:** వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు వికలాంగుల సంక్షేమ కార్యాలయానికి సమీపాన లిఫ్ట్ పనిచేయడం లేదని, వృద్ధులు రిటైర్ పర్సన్స్ మరియు వికలాంగులు ఒకటవ మరియు రెండవ ఫ్లోర్ లలో డి టి ఓ మరియు గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యా లయంకు మెట్లెక్కి పోలేక తల్లడిల్లి పోతున్నారని, ఇదే విషయమై వివిధ దినపత్రికల్లో వార్తలు వచ్చిన సంబంధిత అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేకపోవడం విచారకరమని, సహృదయులైన జిల్లా కలెక్టర్ తక్షణమే మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని వికలాంగుల జాయింట్ ఆక్షన్ కమిటీ పక్షాన కన్వీనర్ నల్లెల్ల రాజయ్య విజ్ఞప్తి చేశారు.



# దుర్మార్గపు పాలన విధానాలను ఎండగట్టండి

**హసన్‌పర్తి,నేటిధాత్రి:** మండల పరిధి చింతగట్టు లో ఈరోజు బుధవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) గ్రామ శాఖ మహాసభ పుల్ల అనిత ఆధ్వర్యంలో జరిగింది. సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా పుల్ల అశోక్ ను గ్రామ కార్యదర్శి గా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుమ్మడి రాజుల రాములు హాజరై మాట్లాడుతూబిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అను సరిస్తున్న తరణములో నిత్యం పెరుగుతున్న ధరలు నిరుద్యోగానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని సరళీకృత విధానాల మూలంగా ఈ దేశాన్ని పెట్టుబడిదారులకు తాకట్టు పెడుతున్న పరిస్థితి వచ్చిందని తద్వారా పేదరికం పెరిగి ఆకలి చావులు ఆత్మహత్యలు పెరిగాయన్నారు. కరోనా మహమ్మారి తో ప్రజానీకం విలవిలలాడుతున్న కేంద్ర ప్రభుత్వం ప్రజానీకాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా గాలికి వదిలేసిన పార్లమెంటులో మెజారిటీ ఉందని అధికార దాహంతో రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను కార్మిక వ్యతిరేక కోడ్లను తీసుకో వచ్చి రైతు కార్మిక పొట్టలు కొడుతున్నారని అన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ఐసి బ్యాంకు రైల్వే స్టీల్ ప్లాంట్ ఆయిల్ బొగ్గు గనుల కంపెనీలు జాతీయ రహదారులు, విమానాశ్రయం ఓడరేవులు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను విదేశీ స్వదేశీ ప్రైవేటు సంస్థలకు కారుచౌకగా



అమ్మేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ప్రజా ప్రతినిధులు ఉద్యోగస్తులు మేధావులు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అదే సమయంలో క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో ఉద్యమించి భారత్ ను రక్షించుకోవలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్ర వ్యాప్తంగ దళిత బందును అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పుల్ల రాజు, మతాని భాస్కర్, ఎగ్గొజు రాజు, సురం నరేందర్రెడ్డి ,నందునూరి సారయ్య, సుధాకర్, పుల్ల పావని, నందు నూరి లలిత, శారద, జానకి, తదితరులు పాల్గొన్నారు.

# డిఆర్‌సిసి సెంటర్లను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**తడి,పొడి చెత్తను వేరుచేయడంపై అవగాహన కల్పించాలి**

**వరంగల్, నేటిధాత్రి :** వరంగల్ (అర్బన్) జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.సంధ్యా రాణి బుధవారం సుబేదారి,నక్కలగుట్ట లో వరంగల్ మహానగర పాలక సంస్థ, ఐటీసీ-మరియు ఈ శ్రీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వెల్ బీయింగ్ ఔట్ ఆఫ్ వేస్ట్(వావ్) లో భాగంగా నిర్వహిస్తున్న డి.ఆర్.సి.సి.కేంద్రాలను ఆకస్మికం గా తనిఖీ చేశారు.ప్రతి రోజు ఎంత పొడి చెత్త వస్తుంది అని సి.ఎం.హెచ్.ఓ.వావ్ కో-ఆర్డినేటర్స్ ను అడిగి తెలుసుకున్నారు.నగర పరిధిలోని 66వ డివిజన్ల లో తడి,పొడి చెత్త పై అవగాహనా కార్యక్రమాల తో పాటు ప్రధానం ,ఇటీవల కొత్తగా ఏర్పడిన డివిజన్ లలో,విలీన గ్రామాల్లో డి.ఆర్.సి.సి కేంద్రాలను ఏర్పాటు చేయాలని,ప్రజలకు తడి,పొడి చెత్తను వేరుచేసి అందించేలా అవగాహన కల్పించాలని అన్నారు.వావ్ వారు చేస్తున్న కార్యక్రమాలు బాగున్నాయని ప్రశంసించిన అదనపు కలెక్టర్ బల్దియా పరిధి లోని అన్ని డివిజన్ లలో కూడా తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ముఖ్య ఆరోగ్యాధికారి కి సూచించారు.ఈ కార్యక్రమంలో బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజారెడ్డి,సానిటరీ ఇన్స్పెక్టర్ గోల్కొండ.శ్రీను,వావ్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్స్ కిరణ్,పవన్ తో పాటు డి.ఆర్.సి.సి ఆపరేటర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు వాక్షిన్

**వరంగల్,నేటిధాత్రి:** ఆగస్టు 12,13,14 గురువారం ,శు క్రవారం ,శనివారం రోజులలో వరంగల్ అర్బన్ జిల్లాలోని అన్ని ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ( శాయంపేట మినహా ) కోవిషీల్డ్ మొదటి డోసు మరియు రెండవ డోసు (మొదటి డోసు తీసుకొని 98 రొజులు పూర్తి ఐన వారికి మాత్రమె )టీకా ఇవ్వబడుతుందని ,అలాగె కోవాక్సిన్ (కేవలం రెండవ డొసు వారికి మాత్రమె ) శాయంపేట పట్టణ ఆరోగ్య కేంద్రం లొ గురువారం,శుక్రవారం ,శనివారం ఇవ్వబడుతుందని ఆదివారం వ్యాక్సినేషన్ ఉండదని డిఎంహెచ్ఓ.డాక్టర్.కె. లలితా దేవి గారు తెలియచెసారు. కావున ప్రజలు మాస్కు దరించి ,భౌతిక దూరం పాటించి టీకా తీసుకొవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు వాక్షిన్ తీసుకొవాలని కోరారు.

# ఉప ఎన్నికకు ముందే దళిత బంధును అమలుచేయాలి



**కాజీపేట,నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే హుజురాబాద్ ఉపఎన్నికల నోటిఫికేషన్ కు ముందే దళిత బంధును రాష్ట్రమంతా అమలు చేయాలని మాల మహానాడు గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు అంకేశ్వరపు రాంచందర్ రావు డిమాండ్ చేశారు. బుధవారం కాజీపేట లోని మినీ మున్సిపల్ కార్యాలయం ఎదుట షెడ్యుల్ కులాల అభివృద్ధి సాధన సమితి ఆధ్వర్యంలో ఎస్సీ 59 కులాలసమగ్ర అభివృద్ధి సాధనకై నిరసన దీక్షలను చేపట్టారు. ఈ నిరసన దీక్షలను కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు కట్ల శ్రీనివాస్, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవిందర్ యాదవ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దళిత బంధు ను రాష్ట్రవ్యాప్తంగా అమలుచేయని పక్షంలో దళితుల ఆగ్రహానికి బలికాక తప్పదని హెచ్చరించారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దళితులను మోసం చేస్తూ దళిత బంధు అంటూ కొత్త నాటకానికి తెరలేపారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమానికి చిలువేరు ఆశీర్వాదం అధ్యక్షత వహించగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్,బండారి సురేందర్,కొండ్ర నర్సింగరావు, బొడ్డు దయాకర్,దినేష్,అశోకాచారి, రవి ప్రసాద్,పిల్లి క్రిస్టాఫర్, వెంకన్న, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ ఏకకాలంలో అమలు చేయాలి

**హసన్‌పర్తి,నేటిధాత్రి:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి గ ఆదేశాలమేరకు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కడిపికొండ పట్టాభి రెడ్డి ఆద్వర్యంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్ది మహేందర్ రెడ్డి ముఖ్య అతిధులుగా హసన్ పర్తి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు సత్యాగ్రహ దీక్ష, నిరసన కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ఫసల్ బీమా యోజన తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని ధరణి పోర్టల్,పార్ట్ బి భూముల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం చేసినట్టు గా వారి మేనిఫెస్టోలో రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయలేకపోవడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసమర్థ పాలనకునిదర్శనమని తెలియజేశారు. ప్రకృతి వైపరీత్యాల వలన చీడపీడల వలన కల్తీ విత్తనాల వల్ల అనేక విధాలుగా రైతులు రాష్ట్రంలో నష్టపోతున్నారని వెంటనే రుణమాఫీ అమలు చేయాలని అన్నారు. అన్నం పెట్టే రైతన్న కన్నీరుపెట్టే విధంగా రాష్ట్ర పరిపాలన రాష్ట్రంలో కొనసాగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు 66డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివ కుమార్,రాష్ట్ర నాయకుడు మారపల్లి రాంచంద్రారెడ్డి ,పార్లమెంట్ కన్వీనర్ తళ్లపెల్లి కుమారస్వామి,మండల అధ్యక్షుడు కడిపికొండ సంతోష్ రెడ్డి,డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్,తంగళ్లపల్లి రమేష్, జిల్లా నాయకుడు తీగల భరత్ గౌడ్,తాళ్ల శ్యామ్,కుంబార్కర్ సాయికిరణ్,బోల్ల అంకుస్,దాసరి రాజు,దాది మదుసుదన్,వెల్గేటి తిరుపతి రెడ్డి,పోతరాజు ప్రభాకర్,కుంభార్కర్ ఓం,తాబేటి రమేష్,కంచరకుంట్ల సంజీవ్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి దేవేందర్, ప్రభాకర్రెడ్డి,శంకర్ శ్రావణ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ షాపుల వద్ద ప్రజల ఇబ్బందులు

**హనుమకొండ,నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం ద్వారా ప్రజలకు చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ బియ్యం పంపిణీ చేస్తుంది. ఆగస్టు మాసంలో ప్రతి వ్యక్తికి 15 కిలోల సన్న బియ్యం ప్రభుత్వం ఇస్తుంది. ఈ బియ్యం తీసుకోవడం కోసం జనాలు గంటల తరబడి క్యూలైన్లలో రేషన్ షాపుల వద్ద వేచి చూడాల్సి వస్తుంది. ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డ్ హొల్డర్ కు బియ్యం అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు. అదే విధంగా ఈ నెలలో మొదటి 15 రోజులు అన్ని నియమ నిబంధనలు లేకుండా అందరికీ రేషన్ ఇచ్చేంతవరకు రేషన్ షాపులో నడపాలని రామ్ నగర్ లోని ఏరియా ఓల్డ్ బస్ డిపో ప్రజలు కోరుకుంటున్నారు.



# బెల్లం హల్వా

కావలసినవి నెయ్యి – అర కప్పు, లవంగాలు – నాలుగు, గోధుమ పిండి – 200గ్రాములు, సేమ్యా – అరకప్పు, బెల్లం – 200గ్రాములు, పాలు – ఒక కప్పు, కుంకుమపువ్వు – కొద్దిగా, జీడిపప్పు – ఐదారు పలుకులు, ఎండుద్రాక్ష – ఒక టేబుల్‌స్పూన్. తయారీవిధానం ఒక పాన్‌లో నెయ్యి వేసి కాస్త వేడి అయ్యాక లవంగాలు వేసి వేగించాలి. తరువాత గోధుమపిండి, సేమ్యా వేసి వేగించుకోవాలి. అందులో బెల్లం వేసి కలియబెట్టుకోవాలి. అదే సమయంలో మరొక పాత్రలో పాలు, నీళ్లు సమానంగా పోసి, కుంకుమ పువ్వు వేసి మరిగించాలి. గోధుమపిండి, సేమ్యా వేగాక ఈ పాలు అందులో పోయాలి. ఉడికిన తరువాత ఎండు ద్రాక్ష వేసి సర్వ్ చేసుకోవాలి.



## కళ్ల తాజాదనం కోసం..

ఉదయం నిద్ర లేచి అద్దంలో చూసుకుంటే ఒక్కోసారి కళ్లు వాచినట్టుగా ఉంటాయి. రాత్రిపూట నిద్ర చాలకపోవడం, ఎలర్జీ వల్ల అలా జరుగుతుంది. అప్పుడు చల్లని నీటితో ముఖం కడుక్కున్నా లేదా గ్లాసు చల్లని నీళ్లు తాగినా కళ్ల వాపు తగ్గిపోతుంది. వీటితో పాటు కళ్ల వాపును పోగొట్టే మరికొన్ని చిట్కాలున్నాయి. అవేమిటంటే....చల్లని స్పూన్: రెండు స్పూన్లను కొద్దిసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి. ఉదయాన్నే కళ్లు వాచినట్టుగా ఉంటే ఆ స్పూన్లను రెండు కళ్ల మీద కొద్దిగా అదిమినట్టు పట్టుకోవాలి. దీంతో వాటి చల్లదనానికి కళ్ల వాపు వెంటనే తగ్గిపోతుంది. అలొవెరా జెల్: చల్లగా ఉండే అలోవెరా జెల్‌లోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కళ్ల వాపును చిటికెలో మాయం చేస్తాయి. ఫ్రిజ్‌లో ఉంచిన అలొవెరా జెల్‌ను రాత్రి నిద్రపోయే ముందు లేదా ఉదయాన్నే నిద్రలేచిన తరువాత కళ్లచుట్టూ ఐ క్రీమ్‌లా రాసుకుంటే చాలు కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. వేడి టీ బ్యాగ్: గ్రీన్ టీ బ్యాగును వేడి నీళ్లలో మూడు లేదా నాలుగు నిమిషాలు ఉంచాలి. గోరు వెచ్చగా ఉన్న ఆ టీ బ్యాగును కళ్ల మీద కొద్ది సేపు ఉంచితే ఫలితం ఉంటుంది.



## ప్రసవానంతరం..

ప్రసవానంతరం చాలామందికి అందం తగ్గినట్లు కనిపిస్తుంటుంది. అందుకు కారణం ఏడాది పాటు చర్మం నిర్జీవంగా ఉండటమే అంటారు. ఆ తరువాత మళ్లీ మునుపటి మెరుపును చర్మం సంతరించుకోవాలంటే సమతులాహారం తప్పకుండా తీసుకోవాలి. ఆహారంలో మాంసకృత్తులు, పాలు, పెరుగు మోతాదు పెంచండి. వైద్యుల సలహాతో 'బి' కాంప్లెక్స్ విటమిన్‌లు వాడటం మంచిది. సాధ్యమైనంతవరకు కుదిరినప్పుడల్లా పండ్లను ఆహారంగా తీసుకోండి. ఇంట్లో చిన్నపిల్లలు ఉన్నప్పుడు సరిగా నిద్ర పట్టదు. సరైన నిద్ర లేకపోతే చర్మం కూడా నిర్జీవంగా కనిపిస్తుంటుంది. దీనిని నివారించాలంటే రోజూ నాలుగుసార్లు చల్లని నీటిని ముఖంపై చల్లుకోండి. రోజూ పాలల్లో దూదిని ముంచి ముఖంపై రెండు నిముషాలపాటు రుద్దండి. ఇలా వారానికి రెండుసార్లు ఓట్స్‌లో కొద్దిగా పాలు కలిపి రెండు నిముషాలయ్యాక ముఖానికి పూతలా వేసుకోవాలి. కాసేపయ్యాక కడిగేస్తే చర్మంపై ఉన్న మృతకణాలు తొలగిపోతాయి. దాంతో చర్మం ప్రకాశవంతంగా అందంగా తయారవుతుంది. చెంచా సోయాపిండి, తేనె, కలబంద గుజ్జు, అరచెంచా చొప్పున తీసుకుని అన్నింటిని కలిపి ముఖానికి పూతలాగా వేయాలి. పది నిముషాలయ్యాక ముఖాన్ని చన్నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు మూడు సార్లు చేయాలి. చర్మాన్ని ప్రకాశవంతంగా చేయాలంటే ద్రవపదార్థాలు తీసుకోవడం ముఖ్యం. శరీరానికి శక్తి అంది, మాంసకృతులు కూడా ఒంటికి పడుతాయి. అలాగే నానబెట్టిన బాదం, పాలు, జీడిపప్పులు, వేరుశనగపప్పు, రెండు రేకల కుంకుమపువ్వుతోపాటు రుచికి సరిపడా చక్కెర లేదా బెల్లం తీసుకోవాలి. అన్నింటిని కలిపి జ్యూస్‌లా చేసుకుని తాగాలి. వీటిల్లో ఉండే విటమిన్ 'ఇ' వల్ల చర్మంలో మెరుపు వస్తుంది.

## శరీరంలో రక్తహీనత ఉందని తెలిపే లక్షణాలివే...!



ఈ మధ్య కాలంలో చాలామంది రక్తహీనత సమస్యతో బాధ పడుతున్నారు. సాధారణంగా కొన్ని జబ్బులకు ముందస్తు లక్షణాలు కనిపిస్తాయన్న విషయం తెలిసిందే. అదే విధంగా రక్తహీనత సమస్యతో బాధ పడేవారికి కూడా కొన్ని లక్షణాలు కనపడతాయి. రక్తహీనత సమస్యను ముందుగానే గుర్తిస్తే సమస్య నుండి బయట పడవచ్చు. రక్తహీనత సమస్యతో బాధ పడేవారు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడతారు. రక్తహీనత సమస్యతో బాధ పడేవారిలో రక్తకణాల సంఖ్య తక్కువగా ఉండటం వలన చర్మం రంగు పాలిపోయి తెలుపు రంగులో లేదా బూడిద రంగులో కనిపిస్తుంది. రక్తహీనత సమస్యతో బాధ పడేవారిలో గుండె ఆక్సిజన్ ను సరఫరా చేయటానికి ఎక్కువగా శ్రమించాల్సి ఉంటుంది. ఛాతి భాగంలో నొప్పి ఎక్కువగా వస్తుంటే అందుకు రక్తహీనత కూడా కారణమయ్యే అవకాశం ఉంది. రక్తహీనత సమస్యతో బాధ పడేవారికి పెన్సిల్, సున్నం, మంచు ముక్కలు, పెయింట్ తినాలనిపిస్తుంది. ఇలాంటి వింత లక్షణాలు ఉంటే కూడా దానికి రక్తహీనత సమస్య కారణమయ్యే అవకాశం ఉంది. శరీరం ఎల్లప్పుడూ చల్లగా ఉన్నా కూడా అందుకు రక్తహీనత కారణమయ్యే అవకాశం ఉంది. తరచూ తలనొప్పి వస్తున్నా కూడా అందుకు రక్తహీనత సమస్య కారణమయ్యే అవకాశం ఉంది. చిన్న చిన్న పనులకే అలసిపోవడం, ఆయాసం, గోళ్లు పాలిపోయినట్లు ఉండటం, బలహీనంగా ఉండటం కూడా రక్తహీనత లక్షణాలుగా చెప్పవచ్చు.

## చలి కాలంలో ఇవి తింటే మీ ఆరోగ్యానికి చాలా మంచిది



చిలగడదుంప ఒక దుంప పదార్థము. ఎంతో రుచిగా ఉంటుంది. ఇవి అంతే ఆరోగ్యాన్ని కూడా ఇస్తాయి. సీజన్లో తక్కువ ధరకు సులభంగా అందుబాటులో ఉంటాయి. అందుకే వీటిని చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. వీటిని తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో తెలుసుకుందామా మరి.. చిలగడ దుంపల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది అని నిపుణులు తెలియచేస్తూ ఉంటారు. ఇవి చలికాలంలో మనము తినడం వల్ల ఆ సీజన్‌లో వచ్చే జలుబు, ఫ్లూ వంటి సమస్యలను నుంచి దూరం చేసి మనకు మంచిని చేకూరుస్తుంది.. ఎందుకంటే విటమిన్ సి అనేది జలుబు, ఫ్లూ వంటి సమస్యలను దూరం చేయడానికి బాగా సహాయ పడుతుంది. దీనిని తినడం వల్ల తక్షణ శక్తి కూడ మనకు కలుగుతుంది. ఈ దుంపల్లో బీటా కేరోటిన్, విటమిన్ ఈ, సీ, బీ 6, పొటాషియం, ఐరన్ ఎక్కువగా లభిస్తాయి. ముఖ్యంగా చిలగడదుంపల్లో అధికంగా పొటాషియం ఉండే గుణము ఉంది. ఇది గుండెకు చాల మేలు చేస్తుంది. ఎక్కువగా హార్ట్ బీట్‌ని సరి చేసేందుకు సాయపడుతుంది. వీటిని తినడం వల్ల శరీరంలోని కండరాల, నరాల పనితీరు చాలా వరకు బాగా మెరుగుపడుతుంది. ఇందులో ఉండే మెగ్నీషియం కూడా మన గుండె కు ,ధమనులకు చాలా మంచిది. దీని వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. కండరాలకు అలసట నుంచి ఉపశమనాన్ని కలిగిస్తాయి. చిలగడదుంపల్లోని ప్రత్యేక గుణాలు ఏమైనా గాయాలు అయినప్పుడు వాటిని త్వరగా తగ్గించే గుణము కూడా ఉంది. దుంపలను(గంజి గడ్డలు) రెగ్యులర్‌గా తినడం వల్ల చర్మం ఎక్కువ కాంతివంతంగా మారుటకు అవకాశలు ఉన్నాయి. స్కిన్ టోన్ మెరుగుపడుతుంది. జుట్టు సమస్యలు చాలావరకు దూరం అవుతాయి. వీటిని రెగ్యులర్‌గా తినడం వల్ల ఎలాంటి స్కిన్, హెయిర్ ప్రాబ్లమ్స్ ఉండవనిచెబుతున్నారు నిపుణులు. ఈ చిలగడదుంపలు కొన్ని ఏరియాల్లో మాత్రమే దొరుకుతాయి. అవి కూడా సీజన్లో మాత్రమే దొరుకుతాయి. నిజానికి మధుమేహులు దుంపలు తినడం చాల మంచిది అని నిపుణులు తెలియచేస్తున్నారు.

# కిడ్నీలు ఇలా కాపాడుకోవచ్చు



ప్రపంచ వ్యాప్తంగా దాదాపు ఐదు లక్షల మంది ప్రజలు కిడ్నీలో రాళ్ళ సమస్యలతో బాధపడుతున్నారని సర్వేలో తేలిన అంశం. 30 నుంచి 50వయస్సు వారే ఈ సమస్యతో బాధపడుతున్నారు. దీనికి పరిష్కారం ఆహారంతో కొన్ని మర్పులు, చేర్పులు చేసుకుంటే చాలంటున్నారు వైద్య నిపుణులు. యానిమల్ ప్రొటీన్సు వల్ల కిడ్నీలో రాళ్ళు ఏర్పడతాయని మాంసాన్ని అతిగా తీసుకోవడం వల్ల కిడ్నీలో రాళ్ళు ఏర్పడే అవకాశం పదిరెట్లు ఎక్కువగా ఉందని చెబుతున్నారు వైద్య నిపుణులు. అతిగా మాంసమంటే ఇష్టపడేవారు మితంగా మాత్రమే తినాలని సూచిస్తున్నారు.పళ్ళ రసాలు తీసుకుంటూ రోజూ మొత్తం మీద కనీసం రెండున్నర లీటరు నీటిని తాగడం వల్ల కిడ్నీలో రాళ్ళు ఏర్పడే అవకాశం తగ్గించుకోవచ్చునని కూడా నిపుణులు చెబుతున్నారు. పాప్ కార్నరల్ తింటూ కోకోకోలాలు తాగడం ఓ ఫ్యాషన్ గా మారిన ఈ రోజుల్లో కోలా డ్రింకులు కూడా కిడ్నీలో రాళ్ళు ఏర్పడడానికి దోహదం చేస్తున్నాయని అంటున్నారు. శాస్త్రవేత్తలు, పళ్ళ రసాల్లో ముఖ్యంగా ద్రాక్షరసం మానేస్తే మంచిదంటున్నారు. కాఫీలు, టీలు తాగే వారు రోజుకు రెండు నుంచి మూడు కప్పుల్ని మించి తాగినా మంచిది కాదంటున్నారు. నిమ్మరసం ఇంట్లో అప్పటికప్పుడే తయారు చేసుకుని తాగాలట. బయట జ్యూసులు తాగడం అంత మంచిది కాదంటున్నారు. శరీరానికి పొటాషియం అవశ్యకత ఉన్న ఎక్కువగా తీసుకోవడం మంచిది కాదంటున్నారు. మెగ్నీషియం, మినరల్సును సాధ్యమైనంత తక్కువగా తీసుకోవాలట. మన ఆహారంలో ఉప్పు శాతాన్ని ఎంతవరకు వినియోగించుకోవాలో తెలుసుకుని వైద్యులు సలహా పాటించాలట. వీలైనంత మన ఆహారంతో ఉప్పు, క్యాల్షియం తగ్గించాలంటున్నారు వైద్య నిపుణులు.

పాలకూర, వేరుశెనగకాయలు, పప్పు, బీన్సు, చాక్లెట్లు, కాఫీ, టీలు ఎక్కువగా సేవించకూడదని సాధ్యమైనంత వరకు వాటికి దూరంగా ఉండాలని, ఆహార నియమాలను ఖచ్చితంగా పాటించాలంటున్నారు. ఫైబర్ ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల మలబద్ధకం రాదంటున్నారు. కిడ్నీలో రాళ్ళు ఏర్పడకుండా నివారించుకోవచ్చునని నిపుణులు సూచిస్తున్నారు. గుండె ఆరోగ్యం కోసం కిడ్నీలో రాళ్ళు ఏర్పడకుండా ఉండాలంటే వారంలో కనీసం రెండు సార్లు అయినా చేపలను ఆహారంలో చేర్చిచే మంచిదంటున్నారు ఆరోగ్య నిపుణులు. అప్పుడే కిడ్నీలో రాళ్ళు ఏర్పడవట. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుందట.



## బరువు తగ్గాలంటే...

బరువు తగ్గడానికి తేలికైన మార్గం అంటూ లేదు. వ్యాయామం, ఉపవాసం... ఈ రెండు మార్గాల ద్వారా అధిక బరువు తగ్గించుకోవడంతో పాటు, చక్కని ఫిట్‌నెస్ పొందవచ్చు. ఇందుకోసం....

ఉపవాసం: ప్రతి రోజూ 8 గంటల విరామ వ్యవధితో, 16 గంటల పాటు ఉపవాసం పాటించాలి. రాత్రి 8 నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటల వరకూ ఉపవాసం పాటించాలి. ఉదయం 8కి, తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు ఆహారం తీసుకోవాలి. ఉపవాస సమయంలో చక్కెర కలపని బ్లాక్ కాఫీ, బ్లాక్ టీ, నీళ్లు తాగవచ్చు.

ఉపవాస విరమణ: శరీరాన్ని చురుగ్గా మార్చడానికి తేలికైన, సులువుగా జీర్ణమయ్యే పదార్థాలతో ఉపవాసాన్ని విరమించాలి. చక్కెరతో తయారైన పదార్థాలు, తీయని పండ్లు తినకూడదు. కొవ్వును తొందరగా కరిగించే కొబ్బరి

వ్యాయామం: ఉదయం సమయం వ్యాయామానికి ఉత్తమం. వేగంగా బరువు తగ్గడంతో పాటు, కండరాలు బలపడడానికి అనుకూలమైన వ్యాయామ సమయం ఇదే అని పరిశోధనల్లో రుజువైంది. బరువులతో కూడిన వ్యాయామాలు, గుండె వేగాన్ని పెంచే ఎక్సర్‌సైజ్‌, హై ఇంటెన్సిటీ వర్కవుట్స్ తప్పక చేయాలి. ఒకే రకమైన వ్యాయామాలు కాకుండా, తరచుగా మారుస్తూ, తీవ్రత పెంచుతూ, తగ్గిస్తూ విభిన్నమైన వర్కవుట్స్ చేయాలి.

వారంలో ఐదు రోజులు: వారం మొత్తం ఒక్క రోజు విడవకుండా వ్యాయామాలు చేయడం ఉత్తమం. అయితే అలా వీలుకాని పక్షంలో వారంలో కనీసం ఐదు రోజుల పాటు అయినా క్రమం తప్పకుండా ఎక్సర్‌సైజ్‌ చేయాలి. వ్యాయామ ప్రభావానికి స్పందించేలా శరీరాన్ని అలవాటు చేయడం ఎంతో అవసరం!

## అందానికి, ఆరోగ్యానికి ఏ కివీ పండ్లు...



కివీ పండ్లు... ప్రస్తుతం చాల మందికి తెలిసిన, అందుబాటులో ఉన్న పండ్లు. ఇవి ఎందుకు తినాలి, ఒక వేళ తింటే లాభాలేంటో ఇప్పుడు చూద్దాం. ?ముందుగా ఈ పండు అందానికి ఎలా ఉపయోగ పడుతుందో ఇప్పుడు చూద్దాం. ప్రతీ ఒక్కరికీ అందంగా, యవ్వనంగా కనిపించాలని ఉంటుంది. అందుకోసం చాలానే ఖర్చు పెడతారు. ఏవేవో ప్రయత్నాలు చాల చాల చేస్తారు. బ్యూటీ పార్లర్స్ చుట్టూ తిరిగుతుంటారు. ఇలాంటివన్నీ పై పై హంగులు మాత్రమే, అందం అనేది లోపలి నుంచి కొన్ని పోషకాలు తీసుకుంటే నేచురల్‌గా అందంగా కనిపించడం ముఖ్యం. అది ఎప్పటికీ శాశ్వతంగా కూడా ఉంటుంది. అందుకోసం కివీ పండ్లు తీసుకోండి అని నిపుణులు కూడా చెబుతున్నారు. కివీలో ఎక్కువగా యాంటీ ఆక్సిడెంట్, విటమిన్ సి లు సమృద్ధిగా లభిస్తాయి. నారింజ, బత్తాయి, నిమ్మకంటే ఇందులోనే విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది చర్మానికి కావాల్సిన పోషకాలన్నింటినీ కలిపిస్తుంది. దీని వల్ల స్కిన్ తాజాగా, అందంగా కనపడుతుంది. ఇక ఆరోగ్య పరంగా కూడా ఈ పండుని తినొచ్చు. ?గుండె సమస్యలున్నవారికి ఇది చాలా మంచిది. ఇందులో ఆపిల్ లో కంటే 5 రెట్లు ఎక్కువ పోషకాలు ఇందులో లభిస్తాయి. ఇందులో కొవ్వు, సోడియం తక్కువగా ఉంటాయి. అందువల్ల షుగర్ వ్యాధిగ్రస్తులు, గుండె సమస్యలు ఉన్నవారు కూడా ఈ పండుని హ్యాపీగా తీసుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. వీటిని తినడం వల్ల ఆరోగ్య, అందం పరంగా అన్ని విధాలుగా ఇది చాలా ఉపయోగపడుతుంది అని చెబుతున్నారు వైద్యులు. ఇంకా ఈ కివీతో ?కంటి సమస్యలు దూరం చేసుకోవచ్చు. పీచు పదార్థం, విటమిన్ ఇ, పొటాషియం, ఫోలిక్ యాసిడ్, కెరోటినాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ వంటి ఎన్నో పోషకాలు ఇందులో చాలా అధికంగా ఉంటాయి. దీనితో వీటిని తినడం వల్ల ఎన్నో సమస్యలు దూరం చేసుకోవచ్చు. వీటిని రెగ్యులర్ గా వీటిని తినడం ద్వారా కంటి సమస్యలు కూడా దూరం అవుతాయని అంటున్నారు నిపుణులు. ఇంకెందుకు ఆలస్యం కివీని తిని ఆరోగ్యాన్ని, అందాన్ని పెంచుకోండి.

## ఉత్సాహానికి కేరాఫ్ టీ.. దీనికి లేదు సాటీ.. పోటీ..



తేనీటి ఘుమఘుమలకు టీ ప్రియులు ఫిదా అవుతున్నారు. నిత్య జీవనంలో టీ ప్రముఖ పాత్రే పోషిస్తోంది. మూడు దశాబ్దాల కిందట ఒకటీరెండు రకాల తేనీరే అందుబాటులో ఉండేది. కప్పు రూ.0.15 పైసలతో మొదలై.. ఇప్పుడు రూ.15కు చేరింది. బయట చిరుజల్లులు. ఆహ్లాదకరమైన వాతావరణం. వేడివేడిగా తేనీటి చుక్కలు గొంతులోకి దిగుతుంటే భలే ఉంటుంది కదూ. ఇద్దరు మిత్రులు కలవగానే నోటి నుంచి వచ్చే మొదటి మాట 'టీ తాగుదాం భయ్యా', 'టీ తాగుదాం బాబాయ్..', స్ట్రాంగ్ చాయ్ తాగుదాం మావా..'. ఇక విద్యార్థులైతే ఒన్‌బైటూ చాయ్ చెబుతారు. బంధువులు ఇంటికి రాగానే తేనీటి సేవనంతోనే కబుర్లు మొదలవుతాయి. మనసు చికాకు పుట్టినా.. కొత్తవారితో దోస్తీ కట్టినా.. వాన పడినా.. మంచు కురిసినా, ఎండ కాసినా టీ రుచులను ఆస్వాదించాల్సిందే. చిరుద్యోగి నుంచి కార్పొరేట్ కంపెనీ సీఈఓ వరకు రోజుకు ఒక్కసారైనా టీ సేవించాల్సిందే. టీ తాగడం వల్ల కలిగే ఆరోగ్యకరమైన లాభాలను గురించి తెలుసుకుని కొంతమంది తమ డెయిలీ యాక్టివిటీస్‌లో టీ తాగడాన్ని ఓ భాగం చేసుకున్నారు. గుండె సంబంధిత సమస్యలను తగ్గించడంలో మాత్రమే కాదు.. కొలెస్ట్రాల్ తగ్గించడం, చర్మాన్ని రక్షించడం, క్యాన్సర్‌ను నివారించడం, ఎముకలు, దంతాలు గట్టిగా చేయడం వంటి లక్షణాలు టీకి ఉన్నాయన్నది కొన్ని అధ్యయనాల మాట. టీలో మరికొన్ని రకాలు ఇప్పుడు తెలుసుకుందాం..

గ్రీన్ టీ.. ప్రాసెసింగ్ సమయంలో అతి తక్కువ ఆక్సిడేషన్ కామెల్లియా సైనెసిన్ ఆకులను ఉంచడం ద్వారా గ్రీన్ టీ రూపుదిద్దుకుంటుంది. చైనాలో పుట్టిన గ్రీన్ టీ కల్చర్ ఇప్పుడు ఆసియాలో బాగా ఫేమస్. వెస్ట్‌లో కూడా ఇటీవల ఆరోగ్య కారణాల రీత్యా ఎక్కువగా తీసుకుంటున్నారు. నగరంలో కూడా ఇదే రీతిలో ఆరోగ్య కారణాలు చెప్పి తాగుతున్న వారు ఉన్నారు. స్పాలలో గ్రీన్ టీ ప్రత్యేకంగా సర్వ్ చేస్తున్నారు. ఊలాంగ్ టీ..సంప్రదాయ చైనీస్ టీ ఈ ఊలాంగ్ టీ. కర్లింగ్, ట్విస్టింగ్‌కు ముందు సూర్యకాంతిలో ఎండబెట్టి ఆక్సిడేషన్ చేస్తారు. చాలా వరకు ఊలాంగ్ తేయాకులను ప్రత్యేక ప్లాంటేషన్స్‌లో పండిస్తారు వైట్ టీ..లైట్లీ ఆక్సిడైజ్డ్ టీ. ఇది కూడా చైనా రకమే. చైనీస్ కామెల్లియా సైనెసిన్ ప్లాంట్ నుంచి వస్తుంది. మొగ్గలు, లేత ఆకులను సూర్యకాంతిలో ఎండబెట్టి లైట్ గా ప్రాసెస్ చేసి వైట్ టీ క్యారెక్టర్స్ కాపాడతారు.

## వీలైనప్పుడల్లా బాదం పప్పును నోట్లో వేసుకుంటే?



చర్మం ముడతలు పడకుండా వుండాలంటే.. బాదంను తప్పక తీసుకోవాలి. వీలైనప్పుడల్లా బాదం పప్పును నోట్లో వేసుకోండి. ఇది చర్మం ముడతల సైజు, తీవ్రత తగ్గటానికి తోడ్పడుతున్నట్టు తాజా సర్వేలో తేలింది. నెలసరి నిలిచిపోయిన మహిళల్లో కొందరికి రోజువారీ ఆహారంలో కొద్దిగా బాదం పప్పు ఇచ్చి ఫలితాలను బేరీజు వేశారు. బాదం పప్పు తినని వారితో పోలిస్తే.. తిన్నవారిలో ముడతల సైజు పదిశాతం వరకు తగ్గిందని తాజా అధ్యయనంలో తేలింది. బాదం పప్పులోని ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఒక్క చర్మ ఆరోగ్యానికే కాదు, క్యాన్సర్ల వంటి తీవ్ర సమస్యల నివారణకూ తోడ్పడతాయి. క్రమం తప్పకుండా తీసుకుంటే మంచి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. జబ్బుల బారినపడకుండా కాపాడుకోవచ్చునని ఆరోగ్య నిపుణులు అంటున్నారు

## మసాలా ఛాయ్ ఆరోగ్యానికి మంచిదేనా..



ఛాయ్ తాగితే వచ్చే ఉత్సాహమే వేరు అంటున్నారు టీ ప్రేమికులు. చాలమందికి గొంతులో ఛాయ్ పడందే దినచర్య మొదలు కాదు. ఇక ఛాయ్‌లు మీద ఛాయ్‌లు లాగించేవారు ఉన్నారు. వాస్తవానికి నిద్ర లేచింది మొదలు నిద్ర పోయేవరకూ మనిషి జీవితంలో చాయ్ పాత్ర అమోఘమైందని చెప్పాలి. 4వ శతాబ్ధంలో చైనాలో పుట్టిన టీ, ప్రంపచంలోని దాదాపు అన్ని దేశాల్లో స్థానం సంపాధించుకుంది. మనుషుల మధ్య అనుబంధానికి అనుసంధానంగా మారింది. తాగునీటి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది ఇష్టంగా తాగే పానియంగా గుర్తింపు పొందింది. అలాగే ఒక్కో 'టీ' కి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. అల్లం టీ అంటే అదిపెంచెను ఆరోగ్యం.. మసాలా టీ అంటే అది దించునురా మైకం.. లెమన్ టీ కొడితే ఇక లేజీ మటుమాయం.. ఇరానీ టీ పడితే ఇటురాదా ఆ స్వర్గం.. అన్న లిరిక్ మీరు వినే ఉంటారు. ఇది నూటికి నూరు శాతం వాస్తవం. అయితే భారత దేశంలో ఎన్నో రకాల టీలు అందుబాటులో ఉన్నా.. బెస్ట్ చాయ్ మాత్రం 'మసాలా చాయ్' అంటున్నారు నిపుణులు. బరువు తగ్గేందుకు గ్రీన్ టీ తాగుతారు చాలామంది. ఘాటుగా, టేస్టీగా ఉండే మసాలా చాయ్ తాగినా క్యాలరీలు ఖర్చవుతాయి.దీనిలోని మసాలా దినుసులు క్యాలరీలను కరిగిస్తాయి. అంతేకాదు తలనొప్పి, గొంతు నొప్పి వంటివి క్షణంలో మాయమైతాయి. ఒక కప్పు మసాలా టీ అనేకరకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మసాలా టీలో జోడించే లవంగాలు, దాల్చిన చెక్క వంటివి వ్యాధినిరోధకతను పెంచడంలో సహాయపడుతాయి. మసాలా టీలో ఉన్న మసాలాలు జీర్ణక్రియను మేలు చేస్తుంది. మసాలా టీలో వేసి అల్లం, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.


www.netidhatri.com
నేటిధాత్రి
Webportal
You Tube
జర్నలిస్టులకు
ఆహ్వానం
నిజాల నిప్పు కణం–
వాస్తవాల దృశ్య రూపం
'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా
అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.
జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు
సంప్రదించగలరు
కట్టా రాఘవేంద్రరావు
సీఈవో-నేటిధాత్రి టీవీ
8297779999, 9908658888

